
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
శనివారం 5, ఆగస్టు 2017, పేజీలు 20



నెంబర్ వన్ మనమే


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

- జిల్లాలో పంపిణీకి రాజస్థాన్ , తమిళనాడు గొర్రెలను పరిశీలిస్తున్నాం
- పథకం అమల్లో రాష్ట్రంలో నెంబర్ వన్
- రీసైక్లింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం
- అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు
- జిల్లాలో ఇప్పటి వరకు 2,850 యూనిట్లు పంపిణీ

3 లో


జిల్లా పోలీసు కార్యాలయం

వేధింపులు భరించలేం..!

7 లో

- ఎస్పీకి డీపీఓ కార్యాలయ సిబ్బంది లిఖితపూర్వక ఫిర్యాదులు
- బాధితుల్లో పలువురు మహిళలు
- అభిప్రాయాలు సేకరించిన పోలీస్‌బాస్
- ఒకట్రెండు రోజుల్లో డీజీపీకి నివేదిక

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం శాంతిభద్రతల అంశానికి ప్రాధాన్యం ఇస్తోంది.. ఈ మేరకు పోలీసు వ్యవస్థలో ఉన్న ఇబ్బందులను తొలగించి ఫ్రెండ్లీ పోలీస్ పేర ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలు చేపడుతోంది. పోలీసుల్లో మార్పు తీసుకురావడంతో పాటు వారిపట్ల ప్రజల్లో ఉన్న దురభిప్రాయాన్ని పోగొట్టే ప్రయత్నం చేస్తోంది. కానీ, అదే విభాగంలో పనిచేసే కొందరు అధికారుల వల్ల లక్ష్యం దెబ్బతింటోంది. ఇలాంటి పరిస్థితే ఒకటి జిల్లా కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. తమకు సహాయసహకారాలు అందించేందుకు పోలీసు శాఖలో ఉన్న ఓ అధికారి వివిధ పనుల కోసం వచ్చే పోలీసులనే లక్ష్యం చేసుకుంటున్నారు. వారిని వివిధ రకాలుగా వేధిస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. దీంతో విసుగుచెందిన బాధితులు జిల్లా పోలీస్ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. నిందితుడిని ఓ సారి హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రానందున రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నది.

కాళ్లు పట్టుకున్నా.. కనికరించలే..


ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు శ్యామల

- కడుపునొప్పి అని వెళ్లిన రోగి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన వైద్యులు
- మా డిపార్ట్‌మెంట్ కాదంటూ ఒకరిపై మరొకరు బుకాయింపు
- ఆపరేషన్ చేయకుండానే బయటికి పంపించిన వైనం
- ప్రాణాలు కాపాడిన ప్రైవేటు ఆసుపత్రి
- జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

3 లో

ఏసీటీఓ ఇంటిపై ఏసీబీ దాడులు


జడ్చర్లలోని ఏసీటీఓ ఇంట్లో రికార్డులను పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు

- ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా నమోదైన కేసు
- ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో ఏసీటీఓ, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో దాడులు

7 లో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పొదుపే అన్నింటికీ ఉత్తమం

● టి.వేణుగోపాల్, టౌన్-3 ఏఈ



పాలమూరు: ప్రజలు విద్యుతX ను విని యోగించటంలో పొదుపు పాటించటమే అన్నింటికీ ఉత్తమం. ప్రస్తుతం వర్షాకాలమైనప్పటికీ నీరు లేకపోవటంతో విద్యుతX ను ఉత్పత్తి కావటం లేదు. రాష్ట్రంలో తప్పని పరిస్థితుల్లో బొగ్గుద్వారానే విద్యుతX ను ఉత్పత్తి చేస్తున్నారు. ఒక్క యూనిట్ విద్యుతX ను ఆదాచేసినా ఉత్పత్తి చేసినట్లేనని అంటున్నారు. టౌన్-3 ఏఈ వేణుగోపాల్ అందిస్తున్న విద్యుతX సేవలపై ఆంధ్రజ్యోతితో ముచ్చటించారు.

పాలమూరు పట్టణంలో టౌన్-3 పరిధి ఎంతవరకు, ఎన్ని సర్వీసు కనెక్షన్లు ఉన్నాయి?

శ్రీనివాసకాలనీ, వెంకటేశ్వరకాలని, పద్మావతీకాలని, న్యూటౌన్, మర్లు, షాషాబ్‌గుట్ట, బీఎన్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి, బాయమ్మతోట, సద్దల్‌గుండు, రాజేంద్రనగర్, ప్రేమ్‌నగర్, మెట్టుగడ్డ, ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాలు మా పరిధిలోకి వస్తాయి. టౌన్-1లో 21వేలు, టౌన్-2లో 16వేల సర్వీసులు ఉంటే టౌన్-3లో ఏకంగా 29వేల కనెక్షన్లు ఉన్నాయి.

ఎన్ని సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సేవలందిస్తున్నారు?

సూర్యలక్ష్మి కాటన్‌మిల్ 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఆరు ఫీడర్లు, 2+8.0 ఎం.వీ.ఎలు-2, 217 డీటీఆర్‌లతో విద్యుత్ సేవలు అందిస్తున్నాం. 11కేవీ, 33కేవీ, ఎల్‌టీ, బ్రేక్‌డౌన్, ఎల్‌సీలు తీసుకుని రిపేర్లు చేస్తుంటాం. టౌన్-3 పరిధిలో ఎస్‌ఎల్‌సీ పరిధిలో ప్రత్యేకంగా 33/11కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశాం. గతంలో ఓల్డ్ పవర్‌హౌజ్, జెడ్‌పీ, ఇండోర్ సబ్‌స్టేషన్‌కు సంబంధం ఉండేది, నేడు టౌన్-3కి ప్రత్యేకంగా ఉండటంతో నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించగలుగుతున్నాం.

కొత్తగా చేస్తున్న, చేసిన అభివృద్ధి పనులు ఏమి?

వందరోజుల ప్రణాళికలో వీధిలైట్లకు ప్రత్యేక వైర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను తయారు చేశాం. తొందరలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం. ఇప్పటికే 200వరకు ఇంటర్‌పోల్స్‌ను ఆరునెలల్లో పూర్తి చేశాం. డీటీఆర్, మెయింటెనెన్స్ పూర్తి చేశాం.

బిల్లులు అధికంగా వస్తున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాస్తాయి?

విద్యుత్ సిబ్బంది ఇచ్చిన బిల్లులను నిశితంగా పరిశీలించాలి. మనం ఎన్ని యూనిట్లు వాడుకున్నాం... దానికి బిల్లు ఎంతవచ్చిందో ఆలోచించాలి. వాస్తవంగా మా సిబ్బంది పొరపాటు చేస్తే తప్పక సరిచేస్తాం. ఎక్కువ విద్యుత్‌ను వాడుకుని బిల్లు మాత్రం కట్టమంటే ఒప్పుకోం. ఫిర్యాదు చేయటానికి వచ్చిన వారంతా అనుమానాలను నివృత్తి చేసుకుని వెళుతున్నారు.

టౌన్-3 పరిధిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు? సరఫరా, రిపేరు, వివరాలకు ఎవరిని సంప్రదించాలి?

టౌన్-3 ఏరియాలో మొత్తం 25మంది సిబ్బంది ఉన్నారు. మా ఏరియా పరిధిలో ఎలాంటి విద్యుత్ సమస్యలు వచ్చినా మమ్మల్ని సంప్రదించాలి. ఏఈ, సబ్-ఇంజనీర్‌తోపాటు ఇద్దరు లైన్ ఇన్స్పెక్టర్లు కె.బాలరాజు-9493129303, బహదూర్‌నాయక్- 9440232122, పదకొండుమంది లైన్‌మెన్ అంజనేయులు, అంజయ్య, కె.అశోక్, నరసింహులు, రశీద్, మన్నాజి, వై.అశోక్, సింగ్యా, సురేందర్, వెంకట్రాములు, వేణులను సంప్రదించాలి. ఎక్కడైన విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లు మీకు తెలిస్తే మాకు ఫిర్యాదు చేయండి.

ఇళ్లలో విద్యుత్ ప్రమాదాలను ఎలా అరికట్టవచ్చు?

ప్రజలు ఎప్పుడో ఇల్లు కట్టుకున్నప్పుడు సర్వీస్ వైర్‌ను తెచ్చుకుంటారు. కొంతశ్రమచేయగానే మనిషికి అలసటవస్తుంది.. అలాగే వయసూ పెరుగుతుంది... అనుకుంటాం. కాని విద్యుతX పరికరాలను మార్చుకోవటంలో శ్రద్ధ చూపాలి. ఇంటికి ఏర్పాటు చేసుకున్న సర్వీసువైర్లు పదేళ్లుదాటిన వాటిని తక్షణమే ఉన్న ఫళంగా వైర్‌ను మార్చుకోవాలి. విద్యుతX సిబ్బంది ఆ విషయాన్ని ప్రజలకు చెబితే ఇప్పటికి సరిచేసి వెళ్లండని చేతులు దులుపుకుంటారు. ఎర్తింగ్‌ను ప్రతిఒక్కరూ రెగ్యులర్‌గా చెక్ చేసుకోవాలి. దానివల్ల ట్రాన్Xస్ఫార్మర్ దగ్గర ప్రమాదం జరిగినప్పటికీ ఇంటిదగ్గర ఎవరికి ఏలాంటి ప్రమాదాలు జరగవు. ప్రజలు అశ్రద్ధ, అజాగ్రత్త, తొందరపాటు, ముఖ్యంగా మితిమీరిన ఆత్మవిశ్వాసం ఒకసారి ప్రమాదాలకు కారణమవుతుంది. పూర్తిగా విద్యుత్ రిపేరు చేయటం తెలిసినవారితో పనిచేయించుకోవాలి. అన్ని తమకే తెలుసని సొంత రిపేర్లు చేసుకునే సాహసం చేయరాదు. ప్రతిరోజు ఎక్కువమంది ఇంట్లో సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి మరిచిపోతుంటారు. అలా చేయటంతో సెల్‌ఫోన్ ప్రమాదాలు జరగవచ్చు. రైతులకు మేలు చేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవటంతో నెలకు కేవలం రూ.30-40లకే వ్యవసాయబోరుకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. వచ్చిన బిల్లును ఇన్‌టైమ్‌లో కట్టి డబ్బును ఆదా చేసుకోవాలి. ఒకసారి సిస్టమ్‌లో ఎంటర్ అయిన తర్వాత వీఐపీ అయినా అపరాదరుసుము చెల్లించాల్సిందే.

చిన్నారి

మహబూబ్‌నగర్ (విద్యావిభాగం) : మీ పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు మంచి అవకాశం. పిల్లలు రాణించాలనుకుంటున్న రంగాన్ని గుర్తించడానికి ఇది వేదిక అవుతుంది. పిల్లల్లో ఉన్న నైపుణ్యతను, ప్రతిభను వెలికితీసేందుకు... మనం తెలుసుకునేందుకు ఇది చక్కని ప్రయత్నం. పుస్తకాల్లో వేసిన చిత్రాలకు, రాసిన కవితలకు బయటినుంచి గుర్తింపు రావడం కష్టం. శుక్రవారంలోపు మీరు మీ పిల్లలు గీసిన చిత్రాలు లేక కవితలు.. ఇలా వారి ప్రతిభకు వన్నెతెచ్చేవి ఏవైనాసరే మాకు పంపించండి.. మీ పిల్లలను ప్రోత్సహించడానికి, బయటివారికి తెలియజేయవచ్చు. ఇదే వారి భవిష్యతX కు టర్నింగ్ పాయింట్ కావచ్చు. కాబట్టి ఆలస్యం చేయకుండా వారి ప్రతిభకు పట్టంకట్టే ఈ చిన్ని ప్రయత్నం చేయండి.





చార్మినార్

ఉమా మహేశ్వరి
8వ తరగతి

● చెట్లు లేనిదే.. మనం లేం

అందరూ చెట్లను నాటండి
చెట్లు లేనిది మనం లేము
చెట్లు మనకు ఆక్సిజనX ఇస్తాయి
చెట్లు మనకు చదువుకోవడానికి నీడను ఇస్తుంది
చెట్లు మనకు పండ్లు, పూలు, కట్టెలు ఇస్తాయి
చెట్లు మనకు చాలా ఉపయోగపడుతాయి
ఎవరూ చెట్లను నరకరాదు
చెట్లే మనకు వర్షాన్ని ఇస్తాయి
చెట్లు లేకపోతే వర్షాలు రావు
అందుకే చెట్లను అందరూ పెంచండి.

ఎస్.పవనX కుమార్
8వ తరగతి, యూపీఎస్.
పాల్కొండ,
మహబూబ్‌నగర్ జిల్లా



● హరితహారం

చెట్లు అంటే నాకు ఎంతో ఇష్టం
ఎందుకు అంటే మనకు చాలా అవసరాలు వస్తాయి
చెట్లు మనకు ఆక్సిజనX ఇస్తుంది
అలాగే, పూలు, కాయలు, పండ్లు కూడా ఇస్తాయి
చెట్లు పచ్చగా ఉంటేనే ఊరుకూడా అందంగా కళకళలాడుతుంది
మనం చెట్లను పెంచితే పర్యావరణం పచ్చగా ఉంటుంది
మనకు వర్షాలు వస్తాయి
వర్షాలు వస్తే రైతులు సంతోషిస్తారు
పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు
మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి.
పర్యావరణం పెరగాలి
కాలుష్యం తగ్గాలి, హరితహారం వర్ధిల్లాలి.



కె.శ్రావణి,
8వ తరగతి,
యూపీఎస్
పాల్కొండ,
మహబూబ్‌నగర్

● పల్లె అందానికి అర్థం..

పల్లెలు అందంగా ఉండడానికి కారణం చెట్లు
చెట్లు లేనిదే మనము లేము
మనం పుట్టుక నుంచి చనిపోయే వరకు చెట్లే తోడు నీడ
మనము అందంగా ఉండడానికి పువ్వులే కారణం
ఆ పూల నిచ్చేవి పచ్చని చెట్లే
ఆ చెట్ల వల్లనే పువ్వులు,పండ్లు
మనం తినడానికి కూరగాయలు చెట్ల వల్లనే
మనం బతకడానికి కారణం చెట్లు
మనకు చల్లని గాలిని ఇచ్చేవి చెట్లు
అందుకే చెట్లని పెంచాలి
ఈ ప్రపంచంలో అన్నిటికంటే గొప్పవి చెట్లు
చెట్లను పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి


పి.శిరీష
8వ తరగతి, యూపీఎస్
పాల్కొండ, మహబూబ్‌న
గర్‌టౌనX .



● పర్యావరణాన్ని కాపాడాలి

మొక్కలను నాటండి పర్యావరణాన్ని కాపాడండి
పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు
చెట్లు మనకు ప్రాణాధారం
ప్రతి ఇంట్లో ఒక చెట్టును నాటండి
చెట్లు మనకు ఆక్సిజనX ఇస్తుంది
ఇప్పుడు మనం బ్రతికి ఉన్నమంటే చెట్లే కారణం
అవి మనకు ఆక్సిజనX ఇచ్చి మన ప్రాణాల్ని కాపాడుతాయి
చెట్లు మనల్ని కాపాడుతాయి... మనం వాటిని కాపాడాలి
మనకు ఆహారం ఇచ్చేది కూడా చెట్లే
మనం అందంగా ఉండాలంటే జడలో పూలు ఉండాలి
మనం చనిపోయిన తర్వాత కూడా చెట్లు సహాయపడతాయి
మీ పిల్లలని పెంచినట్లే, చెట్లను కూడా అలాగే పెంచండి
చెట్లు పెంచితే మంచిది, అందరూ
ఒక చెట్టును నాటండి

ఎస్.ఐశ్వర్య
8వ తరగతి, యూపీఎస్
పాల్కొండ, మహబూబ్‌నగర్ జిల్లా



● ప్రాణవాయువు..

చెట్లు అంటే ప్రాణం
చెట్లు మనకు ప్రాణవాయువు
మనం బ్రతికి ఉన్నామంటే చెట్లే కారణం
మనకు బ్రతకడానికి ఆక్సిజనX ఇస్తుంది
చెట్లు ఉంటే ఊరు కళకళలాడుతుంది
చెట్లు మనకు రక్షణనిస్తాయి
చెట్లను నరికి వేయకూడదు
మనం చెట్లను పెంచాలి
హరితహారం చేయండి

పి.సింధూజ,
8వ తరగతి,
యూపీఎస్
పాలకొండ,
మహబూబ్‌న
గర్ జిల్లా.



చిన్నారులూ.. మీ ప్రతిభను తెలియజేయండిలా..

మీలో ఉన్న ప్రతిభను అందరికీ తెలియజేయాలనుందా..? చిత్రలేఖనం, కవితలతో పాటు ఇతర విషయాల్లో ఆసక్తి ఉన్న పదో తరగతిలోపు విద్యార్థులకు ఆంధ్రజ్యోతి ఈ సువర్ణావకాశం కల్పిస్తోంది.. మీరు గీసిన చిత్రం లేదా రాసిన కవిత, మీరు పొందిన ప్రశంసల వివరాలతో పాటు మీ ఫొటో, పేరుతో మా వాట్సప్ నెంబర్‌కు గురువారం లోపు పంపండి.. ప్రతి శనివారం మా పత్రికలోని చిన్నారి శీర్షికలో వాటిని చూసుకోవచ్చు. వాట్సప్ నెంబర్లు : 9550227116, 9441141359

అభయం ఇచ్చే అభయాంజనేయస్వామి



బాదేపల్లిలోని అభయాంజనేయస్వామి దేవాలయం

జడ్చర్ల : స్వామి వారిని భక్తితో కొలిచి, తలపెట్టిన పనులు విజయవంతం అయ్యేలా దీవించు తండ్రీ అని కోరిన భక్తులకు అభయాంజనేయస్వామి అభయం ఇస్తాడని భక్తుల నమ్మకం. బాదేపల్లి నగరపంచాయతీలోని గౌరిశంకర్ కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం లో ప్రతి మంగళవారం, శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రా తఃకాలపూజలు, స్వామి వారికి సిం ధూరం పూసిన అనంతరం ఆకు పూజలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కాలనీ వాసులు విరాళాలతో అభయాంజనేయస్వామి దేవాలయంను నిర్మించుకున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పూజలు నిర్వహిస్తారు.

ఉపసర్పంచX లకు సముచిత స్థానం కల్పించాలి

● నర్సింహారెడ్డి, మండల ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు



లీడర్ వాయిస్

భూత్పూర్: గ్రామ పంచాయతీల్లో ఎన్నో సంవత్సరాల నుంచి సేవలందిస్తూ వస్తున్న ఉపసర్పంచX లకు ఎలాంటి హక్కులు లేక కేవలం నామ మాత్రంగానే పదవీ బాధ్యతలు చేపడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నామని మండల ఉపసర్పంచX ల సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయాల్లో ప్రజలకు పనులు చేస్తామని హామీలు ఇస్తున్నామని గెలిచాక ఉపసర్పంచX పదవి చేపట్టిన సందర్భంలో ఎంతో సంతోషపడ్డాం. తరువాత ఏండ్లు గడుస్తున్నా మాకు ప్రజలకు సేవ చేయడానికి మాకంటూ ప్రత్యేక నిధులు లేక గ్రా మ సర్పంచX లపై ఆధారపడాల్సి వస్తుంది. ప్రభుత్వాలు ఎన్నో మార్పులు తెస్తున్న గ్రామ పంచాయతీల్లో మార్పులు తీసుకురావడానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. సర్పంచX లకు ఏ విధమైన పనులు చేస్తే అధికారం ఉంటుందో మాకు కూడా అలాంటి అవకాశాలు కల్పిస్తే గ్రామాల అభివృద్ధికి మా వంతు సహకారాలు ఉంటాయని నర్సింహారెడ్డి చెప్పారు. గ్రామ ప్రజలకు తాగునీటి కలిగించవద్దని మండలంలో చాలా గ్రామపంచాయతీల్లో ఉపసర్పంచX లు సొంత డబ్బులు పెట్టి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశాం. అయినా ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి బిల్లు కూడా అంద లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల వనరులు పెంచుకోవడానికి గ్రామాల్లో అన్ని రకాల ట్యాక్స్‌లు వసూలు చేయిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ఉపసర్పంచX లకు సర్పంచX తో సమాన హక్కులు, నిధులు, విధులు కల్పించాలని మండల ఉపసర్పంచX ల సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌లో

ఇబ్బందుల్లేకుండా చూడండి

పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్



ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ రొనాల్డ్ రోస్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: మహబూబ్‌నగర్ శివారులోని తిరుమలహిల్స్‌లో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో వసతులను విద్యార్థినులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్. శుక్రవారం తిరుమలహిల్స్‌లో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌లో వసతులను విద్యార్థినులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బిల్డింగ్‌లో మహిళ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసినట్లయితే వారికి సరిపడ బాత్ రూంలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి మొదలైన వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కళాశాలలో అదనంగా వసతుల ఏర్పాటు కొరకు విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా వసతుల కల్పన జరగాలని, మన విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత అధికారులు బిల్డింగ్‌ను సిద్దం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పిల్లలకు కావలసిన మౌలిక వసతుల కొరకు ఎలాంటి ఇబ్బందులు ఉండరాదన్న ఉద్దేశ్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు చదువుపట్ల ఏకాగ్రతతో పాటు ఇతర క్రీడలకు అనువుగా ఈ ప్రదేశం బాగుంటుందన్న ఉద్దేశ్యంతో పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కాళ్లు పట్టుకున్నా.. కనికరించలే..

- కడుపునొప్పి అని వెళ్లిన రోగి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన వైద్యులు
- మా డిపార్ట్‌మెంట్ కాదంటూ ఒకరిపై మరొకరు బుకాయింపు
- ఆపరేషన్ చేయకుండానే బయటికి పంపించిన వైనం
- ప్రాణాలు కాపాడిన ప్రైవేటు ఆసుపత్రి
- జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం): ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు అటు ప్రభుత్వాలు, ఇటు అధికారులు కృషి చేస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో తమ విధులు బాధ్యతగా నిర్వర్తించాల్సిన వైద్య సిబ్బంది రోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టడం లేదు. కడుపునొప్పితో బాధపడుతూ జనరల్ ఆసుపత్రికి వచ్చిన ఓ బాధితురాలి పట్ల వైద్యులు ప్రదర్శించిన నిర్లక్ష్యం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. కడుపునొప్పితో బాధపడుతూ జనరల్ ఆసుపత్రిలో చేరింది. అన్ని పరీక్షలు చేసిన వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేయాల్సి ఉండగా తమ డిపార్ట్‌మెంట్ కాదని ఒకరిపై మరొకరు బుకాయించారు. అంతటితో ఆగకుండా దౌర్జన్యంగా బాధితురాలితో పాటు వారి బంధువులతో సంతకం చేయించుకొని ఆ రోగిని ఆసుపత్రి నుంచి పంపించారు. తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇక్కడే ఆపరేషన్ చేయాలని కాళ్లు పట్టుకొని మొరపెట్టుకున్నా కనికరం చూపలేదు. దీంతో గత్యంతరం లేక ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా వారు ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడారు.

● నవాబ్‌పేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన శ్యామలమ్మ(36) భర్త వెంకటయ్య. శ్యామలమ్మకు తీవ్రస్థాయిలో కడుపునొప్పి రావడంతో ఓ ప్రైవేటు వాహనంలో ఈనెల 2న సాయంత్రం 3:20 గంటలకు జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అత్యవసర విభాగంలోని డాక్టర్లు ఆమెను అడ్మిట్ (ఐపీ నంబర్ 21963) చేసుకొని వార్డుకు పంపించారు. తీవ్రమైన కడుపునొప్పి ఉండడంతో ఆమెను మరుసటి రోజు సర్జరీ విభాగం వైద్యులు పరీక్షలకు పంపించారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేసి చూడగా ఆమెకు ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ విత్ రప్చర్ అని తేలింది. ఆ విభాగానికి చెందిన హెచ్ఓడీలు వెంటనే ఆమెను గైనిక్ విభాగానికి రెఫర్ చేశారు. కానీ, అక్కడ వైద్యులు ఆమెను పట్టించుకోలేదు. ఇది తాము చేయాల్సింది కాదని, సర్జికల్ డిపార్ట్‌మెంట్ వాళ్లు చేయాలని ఒకరిపై ఒకరు తోసుకున్నారు. అంతేకాకుండా ఇక్కడ అన్ని సౌకర్యాలులేవని వేరే బయటి ఆసుపత్రికి వెళ్లాలని వారిపై ఒత్తిడి తెచ్చారు. తాము వేరే ఆసుపత్రికి వెళ్లలేమని, అంత డబ్బు తాము పెట్టుకోలేమని బాధితురాలు సైతం వైద్య సిబ్బంది కాళ్లపై పడి వేడుకున్నది. అయినా వైద్యులు వినకుండా పేషెంటుతో పాటు ఆమె బంధువులతో బలవంతంగా సంతకం చేయించుకున్నారు. వైద్య సిబ్బందే అంబులెన్స్‌ను పిలిపించి ఆసుపత్రి నుంచి ఈనెల 3న మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ జర్జిఖాన దవాఖానకు రెఫర్ చేశారు. దీంతో గత్యంతరం లేక ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జిల్లా కేంద్రంలోని సునీత హాస్పిటల్‌కు వెళ్లారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, తాము ఏమీ చేయలేమని ఆ ఆసుపత్రి యాజమాన్యం చెప్పినా ఎలాగైనా ఇక్కడే చేయాలని బాధితులు వేడుకోవడంతో అక్కడే ఆపరేషన్ చేసి ఆమె ప్రాణాలు కాపాడారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటోంది. జనరల్ ఆసుపత్రిలో ఈ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి సర్జరీకి సంబంధించిన అన్ని సౌకర్యాలు ఉండడంతో పాటు ఉదయం పూటనే కావడంతో అన్ని విభాగాలకు సంబంధించిన ప్రొఫెసర్లు కూడా అందుబాటులో ఉన్నారు. కానీ, వారు నిర్లక్ష్యం చేయడంతో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకోవలసిన దుస్థితి వచ్చింది. అంతేకాకుండా బాదితులు ఆపరేషన్ ఫీజు చెల్లించడానికి నానా అవస్థలు పడ్డారు. ఆ గ్రామ సర్పంచు లక్ష్మయ్య గౌడ్‌ను వేడుకోవడంతో ఆయన సహాయం చేశారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..

బాదితురాలు ఆసుపత్రిలో చేరిన విషయంగానీ, రెఫర్ చేసిన విషయంగానీ నా దృష్టికి రాలేదు. అయినా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ విత్ రప్చర్ ఆపరేషన్ చేయడానికి మా వద్ద అన్ని వసతులు ఉన్నాయి. దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. బాధితురాలు ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేసుకున్నా ఆ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఫీజు కూడా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇకపై ఏ కారణంతోనైనా ఆసుపత్రి నుంచి రెఫర్ చేసినప్పుడు నన్ను కలిస్తే సాధ్యమైతే ఇక్కడే చేయిస్తాం. లేదంటే హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల వైద్యులతో మాట్లాడి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ రాంకిషన్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్

నెంబర్ వన్ మనమే

- రీసైక్లింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం
- అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు
- జిల్లాలో పంపిణీకి రాజస్థాన్ , తమిళనాడు గొర్రెలను పరిశీలిస్తున్నాం
- జిల్లాలో ఇప్పటి వరకు 2,850 యూనిట్లు పంపిణీ
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

గొర్రెల పంపిణీ పథకంలో లబ్ధిదారులకు ఇచ్చేందుకు కర్ణాటకతో పాటు రాజస్థాన్ , తమిళనాడు రాష్ట్రాల్లోనూ గొర్రెలను కొనేందుకు అధ్యయనం చేయిస్తున్నామని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రెవెన్యూ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలోని కొప్పల్, రాయచూరు జిల్లాల్లో ఇప్పటి వరకు గొర్రెలను కొంటున్నామని జిల్లా అవసరాల దృష్ట్యా తమిళనాడులోని తేని, శివగంగ, కృష్ణగిరి, కాంచీపురం సహా ఐదు జిల్లాల్లోనూ, రాజస్థాన్ లోనూ గొర్రెలను కొనాలని నిర్ణయించామని తెలిపారు. జిల్లాకు చెందిన అధికారులతో కూడిన ఆరు బృందాలు తమిళనాడులో ఇప్పటికే పర్యటించాయని, అక్కడి పశువైద్యాధికారులు, గొర్రెల పెంపకందార్లతో మాట్లాడారని, అక్కడి వాతావరణ పరిస్థితులు, ఆ గొర్రెల స్థితిగతులపై అధ్యయనం జరిపారని వెల్లడించారు. ఒక బృందం రాజస్థాన్ వెళ్లిందని, జోధ్‌పూర్‌లో గొర్రెల స్థితిపై పరిశీలిస్తున్నారని తెలిపారు. జిల్లాలో గొర్రెల పంపిణీకి ఆ రాష్ట్రాల్లో కూడా త్వరలో కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. గొర్రెల కొనుగోళ్లలో రీసైక్లింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా గొర్రెలు తాగునీరు, మేతకోసం వెళ్లే సరిహద్దు ప్రాంతాలైన శ్రీశైలం, కర్ణాటకలోని హొస్పేట రిజర్వాయర్ల పరిసర గ్రామాలను గుర్తించి అక్కడ కొనుగోళ్లు జరపడంలేదని తెలిపారు. కర్ణాటక సరిహద్దుల్లో ఉండే నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సరిహద్దులోని రాయచూరు జిల్లాలో కాకుండా కొప్పల్ జిల్లాను కేటాయించామని, మహబూబ్‌నగర్, జడ్చర్ల ప్రాంతాలకు రాయచూరు జిల్లాను కేటాయించామని తెలిపారు. జిల్లాలో ఈ యేడాది 27వేల యూనిట్లకు గాను ఇప్పటి వరకు 2,850 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశామని, నిర్ణీత ఆరుమాసాల గడువలోగా లక్ష్యంమేర పంపిణీ చేస్తామని ప్రకటించారు. గొర్రెలకు కొన్నవద్దే ఇన్సూరెన్స్ చేయించడంతో పాటు, లబ్ధిదారుల ఇళ్లవద్దకు గొర్రెలను తీసుకువచ్చి అందజేసేంత వరకు రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. హన్వాడ మండలంలో పథకం కింద పొందిన గొర్రెలను అమ్ముకున్న వారిని గుర్తించి వారి నుంచి నిధుల రికవరీతోపాటు వారిని సంఘాల నుంచి తొలగించారని తెలిపారు. గొర్రెల మేతకు ఇబ్బందుల్లేకుండా ఉండేందుకు గాను అటవీభూ ములతో పాటు, ప్రైవేటు తోటలు, భూముల్లో పెంపకానికి స్టైలోరకం గడ్డివిత్తనాలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. పశువైద్యులకు ఇబ్బంది లేకుండా రొటేట్ విధానంలో చికిత్సలకు అవకాశం కల్పించామన్నారు.

మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ విషయమై ప్రభుత్వానికి లేఖ రాశామని, మహబూబ్‌నగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈవిషయమై ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, త్వరలోనే ఈ ప్రాంతాల్లో కూడా గొర్రెల పంపిణీకి అనుమతి వస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో పశుసంవర్ధక, పశువైద్య అధికారి డాక్టర్ దుర్గయ్య, డాక్టర్ రషీద్, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒక్కవాన పడితే హరితహారం లక్ష్యం పూర్తి : కలెక్టర్

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈయేడాది హరితహారం కింద 2 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించుకుంటే, ఇప్పటి వరకు అందులో 50 లక్షల మొక్కలు నాటడం జరిగిందని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తెలిపారు. ఒక్కో గ్రామ పంచాయతీలో 40వేల మొక్కలు టార్గెట్‌గా పెట్టుకుంటే ఇప్పటికే 21 గ్రామ పంచాయతీల్లో ఆ లక్ష్యం మేర మొక్కలు నాటారని వెల్లడించారు. గడచిన పదిహేను రోజులుగా వానల్లేకపోవడంతో జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిదానంగా సాగిస్తున్నామని, నీటివసతి ఉన్నచోటే మొక్కలు నాటిస్తున్నామని చెప్పారు. ఒక్క వాన కురిస్తే జిల్లాలో హరితహారం లక్ష్యం నెరవేరు తుందని, వచ్చే వారం రోజుల్లో మంచి వానలు పడే అవకాశముందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. మొక్కలు నాటాక వాటికి ఏర్పాటు చేసేందుకు ట్రీగార్డులను కూడా సిద్ధం చేశామన్నారు. డ్రైస్పెల్ నిబంధనలను ప్రభుత్వం సడలించిందని, ఏడు రోజులు వానలు పడకపోతే ప్రత్యామ్నాయాల ద్వారా నీటిని అందించే ఏర్పాట్లు చేసుకునేందుకు వెసలుబాటు ఉన్నందున నాటిన మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అటవీశాఖ ద్వారా ఆర్‌అండ్‌బీ రోడ్ల వెంబడి అవెన్యూప్లాంటేషన్ కు 100 కిలోమీటర్ల రోడ్లు గుర్తించామని, ఇందులో ఇప్పటికే 50కిలోమీటర్ల మేర ప్లాంటేషన్ పూర్తయిందని చెప్పారు. నాటిని అన్ని మొక్కల వద్ద ఫైబర్ ట్రీగార్డులు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే 15రోజుల్లో మిగతా ప్లాంటేషన్ పూర్తిచేస్తామన్నారు. జిల్లాలోని నర్సరీల్లో ఇప్పటికే 1.20 కోట్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని వీటితో పాటు 43 లక్షల టేకుమొక్కలు, 10లక్షల యూకలిప్టస్ మొక్కలు అందుబాటులో ఉంచామన్నారు.



జైనల్లిపూర్ పరిధిలోని లాల్యానాయక్ తండాలో ఫిల్టర్ చేసిన ఇసుకను పరిశీలిస్తున్న మండల అధికారులు (పాత చిత్రం)

జోరుగా ఇసుక అక్రమ రవాణా

- ఫిల్టర్ చేసి జిల్లా కేంద్రానికి తరలిస్తున్నవైనం
- ఇప్పటికే అడుగంటిన భూగర్భ జాలాలు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

మహబూబ్‌నగర్ రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని, అక్రమంగా ఇసుకను తరలించే వారికి కళ్లెం వేయాలని రూరల్ మండలం లోని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా రామచంద్రాపూర్, మనికొండ, కోటకదిర గ్రామాల పరిసరాల్లో ఉన్న వాగులోని ఇసుకను రాత్రికి రాత్రే తరలిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల మట్టిని పోగు చేసి ఫిల్టర్ చేసి ఇసుక తయారు చేస్తున్నారని, దాన్ని జిల్లా కేంద్రానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. జైనల్లిపూర్ గ్రామానికి చెందిన పలు తండాల్లో ఇటీవల తహసీల్దార్ దాడులు చేసి ఫిల్టర్ ఇసుకను తయారు చేసే వారిపై కేసులు చేశారు. అలాగే కోడూరు, కోట కదిర గ్రామాలకు చెందిన పలువురు ఫిల్టర్ ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందుకున్న తహసీల్దార్, ఆర్ఐ కలిసి ఆ గ్రామ కావలికార్, వీఆర్ఓ సహాయంతో బాధ్యులను పట్టుకొని జరిమానతో పాటు కేసు నమోదు చేశారు. ప్రతి రోజు రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్, ట్రాలీ ఆటోలతో ఇసుక రవాణా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించినా ఎప్పుడో ఒకసారి జరిమాన విధించి వదిలేస్తున్నారనే విమర్శలున్నాయి. దీంతో వారు జరిమానతో బయటకొచ్చి మళ్లీ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.



ట్రాలీ ఆటోలో ఇసుకను లోడ్ చేస్తున్న కూలీలు

- ఇష్టానుసారంగా ఇసుకను రవాణా చేస్తుండడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతున్నాయి. ఇప్పటికే రైతులు వ్యవసాయం చేసుకోవడానికి బోర్లల్లో నీరు లేక పంటలు సాగు వదిలి బతుకుదెరువు కోసం వసలు వెళ్తున్నారు. ఇప్పుడు మట్టిని ఫిల్టర్ చేస్తూ ఇసుకను తయారు చేస్తుండడంతో దాదాపు బోర్లలోని నీళ్లు మొత్తం ఇంకిపోతున్నాయి.

సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం..



ఇసుకను అక్రమ రవాణాతో పాటు ఫిల్టర్ ఇసుక తయారీపై వస్తున్న సమాచారం మేరకు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల కోడూర్, జైనల్లిపూర్, తాల్యానాయక్‌తండా, బాల్యానాయక్‌తండా, కోటకదిర గ్రామాల్లో ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నట్లు తెలిసి ఆర్ఐ, వీఆర్ఓ, వీఆర్ఏలను పంపించి రైడ్ చేయించాం. జరిమానతో పాటు కేసు కూడ పెట్టాం. ఇసుక ఫిల్టర్‌పై సమాచారం ఇవ్వాలని కావలికారులకు సూచించాం.

● శంకర్, మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

● కొండాపూర్ సర్పంచ్ సాయమ్మ



గండీడ్ : గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నానని కొండాపూర్ సర్పంచ్ సాయమ్మ అంటున్నారు. స్థానికంగా ఆమె 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

గ్రామంలోని సమస్యలను పరిష్కరించడం లేదనే ఆరోపణలున్నాయి కదా..?

నాలుగేళ్లుగా గ్రామంలోని సమస్యలను విడతల వారిగా పరిష్కరిస్తూ వస్తున్నా. ప్రస్తుతం ఎక్కడ కూడా సమస్యలు లేవు. గ్రామంలో సీసీరోడ్లు, మురుగుకాలువలు, తాగునీటి బోర్లు, పైపులైన్లు వేయించాం.

అనుబంధ గ్రామాల్లో నీటి సమస్య ఉన్నట్లుంది.. ఏం చర్యలు తీసుకున్నారు..?

గత వేసవి కాలంలో సమస్య ఉన్నది వాస్తవమే. ప్రస్తుతం కూడా వర్షాలు లేక కొండాపూర్‌తో పాటు అనుబంధ గ్రామాల్లోనూ కొంత సమస్య ఉంది. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం.

గ్రామ పంచాయతీకి ఏమైనా ప్రత్యేక నిధులు మంజూరయ్యాయా..?

మా గ్రామ పంచాయతీకి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. నిధులు అవసరమని ప్రతిపాదనలు అందించాం. అయినా ఇప్పటివరకు ఫలితం లేదు.

వికలాంగులకు నేడు బస్సు పాసుల శిబిరం

గండీడ్ : స్థానిక ఐకేపీ భవనంలో వికలాంగులకు బస్ పాసులు అందించేందుకు శనివారం శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ పరిగి డిపో అసిస్టెంట్ మేనేజర్ దయాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్న ఈ శిబిరాన్ని వికలాంగులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మహ్మదాబాద్‌లో విద్యుత్ సరఫరా బంద్..

గండీడ్ : మండలంలోని మహ్మదాబాద్‌లోని సబ్‌స్టేషన్ లో మరమ్మతు పనులు చేపట్టనున్నామని, శనివారం ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సురేష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

గండీడ్ : మండలంలోని మహ్మదాబాద్ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళా భజన మండలి సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజారి తిరుమలచారి, వెంకటమ్మ ఆధ్వర్యంలో కుంకుమాభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు.

బాధితులకు సీఎం సహాయ నిధి

హన్వాడ : అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.75వేలకు సంబంధించి శుక్రవారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఎల్ఓసీని అందజేశారు. హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామానికి చెందిన శ్రీదేవి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి డబ్బులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబానికి ఎల్ఓసీని అందిస్తున్న ఎమ్మెల్యే

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

గండీడ్ : ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో శుక్రవారం రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం తుంపర సేద్యాల కింద రాయితీపై అందిస్తున్న స్ప్రింక్లర్లు, డ్రిప్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకున్నట్లైతే వారు తక్కువ నీటితో ఎక్కువ పంటను సాగు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఇలాంటి పథకాల కింద మండలంలో సుమారు 145మంది రైతులకు మంజూరయ్యాయని, అందులో ఒక్క నంచర్ల గ్రామానికి 44 ఉన్నాయన్నారు. వీటిని రైతులు తమ పంటల సాగుకు ఉపయోగించాలే తప్పా ఇతరులకు విక్రయించరాదని, అలా విక్రయించే వారిపై అధికారులు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రస్తుత కాలానికి అనుగుణంగా రోజు రోజుకు వస్తున్న నూతన పద్ధతుల వ్యవసాయ సాగుకు అనుకూలంగా యంత్రాలను కూడా ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇలాంటి పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతిరంగ్యా, హార్టికల్చర్ జిల్లా అధికారి స్వప్న, హెచ్ ఈఓ విశ్వనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ మంజుల, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, జితేందర్‌రెడ్డి, కె.ఎం.నారాయణ, మోతీలాల్, ఇసాబస్‌రవి, రాంచంద్రయ్య, రాజు, మానునాయక్ ఉన్నారు.



రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న రాంమోహన్ రెడ్డి

'తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం'

గండీడ్ : పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలని, అలా అయితే పిల్లలు ఎంతో ధృడతంగా ఉంటారని సూపర్‌వైజర్ జయమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నంచర్ల గ్రామ అంగన్ వాడీ కేంద్రాల్లో శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే పుట్టే పిల్లలో ఎదుగుదల బాగుంటుందన్నారు. గర్భిణులంతా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకుంటే వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. అంగన్ వాడీల్లో అందించే పౌష్టిక ఆహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం తట్టు, రుబెల్లా తదితర వ్యాధులపై కూడ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ ఎం కొండమ్మ, గ్రామ ఉప సర్పంచ్ సలీం, ఎంపీటీసీ సభ్యురాలు మంజూల, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డితో పాటు అంగన్ వాడీ కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది, నాయకులు

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

భూ కబ్జాదారుల

ఆగడాలను అరికట్టాలని వినతి



ధర్నా చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

వనపర్తి: జిల్లాలో పెరుగుతున్న భూ కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలని వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ నిరంజన్ రావుకు వినతి పత్రం అందచేశారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాలలో కొందరు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. పెద్దమందడి మండలం మనిగిల్ల శివారులో సర్వే నెంబర్ 540, 616 వరకు దాదాపు 600 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. గతంలో కూడా ఈ అంశంపై కలెక్టర్‌కు పిర్యాదు చేశామని అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడి పేద దళితులకు పంపిణీ చేయాలని డిమాండు చేశాడు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్, వెంకటేష్, దేవాచారి, సత్యంచారి, చంద్రశేఖర్ యాదవ్, ఎండి. షఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో

మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలి



నూతన కమిటీతో జిల్లా అధ్యక్షులు సైదులు

అచ్చంపేట అర్బన్: ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థం సైదులు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు వర్థం సైదులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులుగా రేణుకుమార్, ఉపాధ్యక్షులు రమేష్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులు మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు గర్ల్స్ కన్వీనర్‌గా మౌనిక, కో కన్వీనర్ అనితలతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

-తహసీల్దార్ చంద్రశేఖర్

తాడూరు : ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టుగా గమనించి కొంతమంది తాడూరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి తాడూరు గ్రామానికి చెందిన 4ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనపర్చుకొని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారు. పట్టుబడిన నాలుగు ట్రాక్టర్లకు ఒక్కో ట్రాక్టర్‌కు 3వేల చొప్పున 12,000 రూపాయలు జరిమానా చొప్పున తహసీల్దార్ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎలాం టి పర్మిషన్లు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

తగ్గని మోత భారం



అధిక బరువున్న బ్యాగులను మోస్తున్న విద్యార్థులు

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- అధిక బరువుతో అనారోగ్యం బారిన విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థులు కిలోల కొద్ది పుస్తకాలు మోస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని గ్రహించిన ప్రభుత్వం ప్రక్షాళన చర్యలు చేపట్టింది. బ్యాగు బరువును తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు జారీ చేసి రోజులు గడుస్తున్నా ఎక్కడ కూడా బరువు తగ్గిన దాఖలాలు కన్పించడం లేదు. బండెడు పుస్తకాల బరువుతో నడుం వంగిపోతున్న బాల్యానికి ఊరటనివ్వాలని ఆదేశాలు జారీ చేస్తే ప్రైవేట్ పాఠశాలలు భేఖాతర్ చేస్తున్నాయి. జిల్లాల్లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు, మెటీరియల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద దోచుకుంటున్నాయి. వాటిని అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని చెప్పవచ్చు. విద్యార్థులకు విషయ పరిజ్ఞానం, అవగాహన, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా బోధన కొనసాగించాలని పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించింది. అయితే ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాల్సిన విద్యాశాఖాధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి.

జిల్లాలో 713 పాఠశాలలు..

జిల్లాలో 713 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అందులో 98 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 536 ప్రభుత్వ పాఠశాలలు, 170కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. చిన్నారులు పుస్తకాల అధిక బరువు మోస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడంలో విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్గదర్శకాలు..

- రాష్ట్ర అకాడమిక్ అథారిటీ, ఎస్‌సీఆర్‌టీ నిర్దేశించిన పాఠ్య పుస్తకాలను మాత్రమే ఉపయోగించాలి.
- ఎస్‌సీఆర్‌టీ నిర్దేశించిన పుస్తకాల సంఖ్య దాటరాదు.
- కాన్సెప్ట్‌ని విద్యార్థులు అవగాహన చేసుకునేలా చేయాలి. భావ వ్యక్తీకరణకు స్వేచ్ఛ ఇవ్వాలి.
- విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి పాటుపడాలి.
- ఆటలు, కళలు, సాంస్కృతిక విభాగాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలి.

తీసుకోవాల్సిన చర్యలు

- ఏ రోజు ఏ పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను తీసుకురావాలో ముందుగానే చెప్పాలి.
- బ్యాగు విద్యార్థికి సౌకర్యంగా ఉండేటట్లు తల్లిదండ్రులు చూసుకోవాలి.
- బరువైన స్కూల్ బ్యాగ్‌ల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు కౌన్సెలింగ్ ఇవ్వాలి.

నిబంధనలు పాటించకుంటే చర్యలు



పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ప్రభుత్వ నిబంధనలను దిక్కరిస్తే అలాంటి పాఠశాలపై చర్యలు తీసుకుంటాం. జీవో ప్రకారం అన్ని పాఠశాలల్లో అవగాహన కల్పిం చాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం.

సుశీంధర్ రావు, డీఈవో

విద్యార్థులను చూస్తుంటే బాధగా ఉంది



ప్రభుత్వ ఆదేశాలను పాఠశాలలు పట్టించుకోవడంలేదు. విద్యార్థులు అధిక బరువు గల బ్యాగులు మోసుకుంటూ వెళ్తుంటే బాధేస్తోంది. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలను పకడ్బందీగా అమలయ్యేలా తనిఖీలు చేపట్టాలి.

- ఆశన్న

జీవో ప్రకారం పాఠశాలలు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి



జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలి. విద్యార్థులకు అనవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియర్, నోట్ పుస్తకాలు అంటూ మోయించకుండా చూడాలి. 1, 2వ తరగతి విద్యార్థులు కూడా 4, 5 కేజీల వరకు పుస్తకాల బ్యాగును భుజాన వేసుకొని వెళ్తుంటే బాధగా ఉంది.

- సురేష్

బైక్ ఢీకొని యువకుడి మృతి



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

దోమలపెంట: బైకుపై ప్రయాణిస్తున్న యువకుడు వేగంగా కరెంట్ స్తంబాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం వటువర్లపల్లి గ్రామానికి చెందిన చిగుర్ల గాలయ్య(22) తన మిత్రులైన రాజు, భాస్కర్‌లతో కలిసి బైక్‌పై గ్రామ సమీపంలో ఉన్న బోరెడ్డిపల్లిబావి చెరువు వద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా వేగంగా వచ్చిన బైక్ అదుపు తప్పి కరెంట్ స్తంబానికి ఢీకొట్టింది. దీంతో గాలయ్య అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వటువర్లపల్లి వైద్య చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మృతుడికి రెండు నెలల క్రితమే తిర్మలాపూర్ గ్రామానికి చెందిన అంజమ్మతో వివాహం అయ్యింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని అమ్రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల

సమస్యల పరిష్కారమే టీఎంయూ లక్ష్యం

టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి



టీఎంయూ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అశ్వత్థామరెడ్డి

వనపర్తి టౌన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు టీఎంయూ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి ఆర్టీసీ డిపో ముం దు టీఎంయూ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్‌లో ఉన్న 2013 పేస్కేల్ బకాయిలను 50 శాతం ఇప్పించామని ఇతర బకాయిలను బాండ్లరూపంలో ఇప్పించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న 2012 లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు ఇప్పించిన ఘనత, మాదేనని అన్నారు. యూనిఫాం బకాయిలు 50 శాతం ఇప్పించామని అన్నారు. మిగతావి కూడా ఈ నెలలో ఇప్పిస్తామన్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు 15 వందల మందికి ఉద్యోగాలు ఇప్పించామన్నారు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం వద్దనుకుంటే గతంలో లక్ష ఇచ్చే వారని దానిని రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. ఆర్టీసీలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయించామని అన్నారు. టీఎంయూకు రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మద్దతు ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చలపతిరెడ్డి, మారయ్య, రాష్ట్ర కార్యదర్శులు మోహన్‌లాల్, వహీద్, జీఎల్ గౌడ్, రవీందర్‌రెడ్డి, డీఎస్ చారీ, కాశీ విశ్వనాథ్, నీలస్వామి, గోపి, డీబీకే రెడ్డి, కృష్ణ, వీఎస్. రెడ్డి, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు

జడ్చర్ల	: 9849038660	నవాబ్‌పేట	: 9502441223
మిడ్జిల్	: 9441365269	బాలానగర్	: 9948900509

ఆంధ్రజ్యోతి దినపత్రిక కోసం : 9494828556

సినిమా గ్రేడ్

వెంకటరమణ:	దర్శకుడు
దేవి :	గౌతమ్‌నంద
రాఘవేంద్ర :	నక్షత్రం
శ్రీనివాస :	ఫిదా

● ఇంటర్వ్యూ

బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు

● ఎస్సై ఆవుల సైదులు



మిడ్జిల్ : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల సైదులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తుగానే మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ప్రతిష్ఠాపనకు పోలీసుల అనుమతి పొందాలని సూచించారు. చవితి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వివరించారు.

వినాయక మండపాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేసుకోవాలి.?

జనసంచారం లేని ప్రాంతాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలి, పాఠశాలలు, ఆస్పత్రులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పక్కన మండపాలను ఏర్పాటు చేసుకోవద్దు.

ఉత్సవ నిర్వాహకులు ఎవరెవరి అనుమతులను పొందాలి.?

విగ్రహ ఏర్పాటుకు ముందస్తుగానే పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు పొందాలి, విద్యుద్దీపాల అలంకరణకు ఆ శాఖ అధికారులతో అనుమతులు పొందాలి.

సౌండ్స్ ఎప్పటివరకు ఉంచాలి.?

ఉత్సవ విగ్రహాల వద్ద పెద్దపెద్ద స్పీకర్లను ఏర్పాటుచేసుకోకుండా జాగ్రత్తలు చేపట్టాలి. రాత్రి 10 తర్వాత మైక్ శబ్దాలను నిలిపివేయాలి. నిమజ్జనం రోజు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నిమజ్జనం చేసే వివరాలను పోలీసులకు ముందస్తుగానే తెలియపర్చాలి.

వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే వారికి మీరిచ్చే సందేశం ఏంటి.?

విగ్రహాలను ప్రతిష్ఠించేవారు ముందస్తుగానే మాకు సమాచారం అందించాలి. ఉత్సవ కమిటీలో పది మంది సభ్యులు ఉండాలి. రాత్రివేళలో మండపాల వద్ద ఇద్దరు ఉత్సవ నిర్వాహకులు నిద్రించాలి. ప్రజలకు ఇబ్బందులు కల్గించకుండా ఉత్సవాలను జరుపుకోవాలి. నిమజ్జనం చేసేరోజు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం అందించాలి. ఉత్సవ కమిటీ సభ్యులకు చెందిన సెల్ నెంబర్లు పీఎస్‌లో తెలియపర్చాలి.

చౌరస్తాలు.. ఆధునికీకరణ

● పాత విగ్రహాల స్థానంలో నూతన విగ్రహాలు

● నేడు ప్రారంభించనున్న మంత్రి లక్ష్మారెడ్డి



నూతనంగా ఏర్పాటుచేసిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహం



ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నేతాజీ విగ్రహం



నూతనంగా ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహం

జడ్చర్ల: బాదేపల్లి పట్టణంలోని నేతాజీచౌరస్తా, గాంధీచౌరస్తా, సర్దార్‌వల్లభాయ్‌పటేల్ చౌరస్తాలను నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఆధునీకరించారు. రోడ్డు వెడల్పు, నూతన బీటీ రోడ్డు నిర్మాణం సందర్భంగా చౌరస్తాలలో ఉన్న పాత విగ్రహాల స్థానంలో నూతన విగ్రహాలను ఏర్పాటుచేశారు. పట్టణంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మహాత్మ గాంధీజీ, సర్దార్‌వల్లభాయ్‌పటేల్ విగ్రహాలు పాతవాటిని తొలగించి, నూతన విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాలను శనివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ప్రారంభించనున్నారు. ఒక్కో చౌరస్తాలో విగ్రహాల ఆధునీకరణకు సుమారు రూ.5లక్షలు వెచ్చించినట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా వరలక్ష్మీ పూజలు

కిటకిటలాడిన ఆలయాలు



జడ్చర్లలోని సరస్వతి శిశు మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

జడ్చర్ల: శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా పట్టణంలో వరలక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సకల దేవతల దేవాలయంలో, సరస్వతి శిశుమందిరంలో, భక్తమార్కండేశ్వరస్వామి దేవాలయంలో, సత్యనారాయణస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ పూజలు, వ్రతాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో : మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో వరలక్ష్మి పూజలు ఘనంగా జరిగాయి. మహిళలు ఆలయాలకు పెద్ద సంఖ్యలో చేరుకొని వ్రతాలను నిర్వహించారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

రాజాపూర్‌లో : మండలంలోని రంగారెడ్డిగూడెంలో గల లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, వరలక్ష్మి వ్రతాలను జరుపుకున్నారు.

ఇసుక తరలింపునకు

ట్రాక్టర్ల సంఖ్యను పెంచాలి

మిడ్జిల్: పాలమూరు ఇసుక యాజమాన్య సంస్థతో నిర్వహించనున్న ఇసుక తరలింపును చేపట్టేందుకు కమర్షియల్ ట్రాక్టర్ల యాజమానులు డీడీలు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని జేసీ శివకుమార్‌నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ల యాజమానులకు డీడీలు చెల్లించే విధానం, ట్రాక్టర్లకు అమర్చే జీపీఆర్‌ఎస్‌తో పాటు, ఇతర వివరాలను ఆయన తెలియజేశారు. సమావేశంలో జీపీఆర్‌ఎస్ టెక్నికల్ ఇంజనీర్లు నిశ్చల్, సుశీల్‌కుమార్, తహసీల్దార్ పాండునాయక్, డీటీ మాధవి, ఆర్‌ఐ రాధాకృష్ణ, సర్పంచు వెంకట్‌రెడ్డి, మిడ్జిల్ ఉప సర్పంచ్ తిరుపతి తదితరులున్నారు.

అధికారం కోల్పోయామనే బాధతోనే విమర్శలు

● మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు

నవాబ్‌పేట: కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోయి ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శలకు దిగుతున్నారని, విమర్శలను వెంటనే మానుకోవాలని మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు సూచించారు. శుక్రవారం టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రతిపక్షాలు హుందాగా వ్యవహరించి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిపోయి గాలిమాటలు మాట్లాడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. మండలంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకుల నుంచి డబ్బులు వసూలుచేసిన వ్యక్తిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, బాధితులకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో శంకర్‌నాయక్, రాజు, సంజీవరెడ్డి, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



జడ్చర్ల మండలం గంగాపురంలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

జడ్చర్ల: మండలంలోని గంగాపురం శివారులోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకుని, అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఊరేగింపు సందర్భంగా జానపద కళాకారులు తమ కళలను ప్రదర్శించారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ చైర్‌పర్సన్ శోభగోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాములు, శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు, ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం

జడ్చర్ల: పట్టణంలోని ఆర్యసమాజంలో శుక్రవారం యజుర్వేద గాయత్రీ మహాయజ్ఞం ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే యజ్ఞం కార్యక్రమాలను పండిత్ మర్రికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

సంక్షిప్తంగా...

రెగ్యులరైజ్ చేయాలి..

జడ్చర్ల: విద్యుత్‌శాఖలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు విభాగంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో నాలుగురోజులుగా కేంద్రాన్ని బంద్ చేయడం జరిగిందని కార్మికులు తెలిపారు.

కమ్యూనిస్టులను దూషించడం తగదు..

జడ్చర్ల: కమ్యూనిస్టులను దూషిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని సీపీఎం మండల కార్యదర్శి జగన్ ఆరోపించారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థాయికి దిగజారి సీఎం మాట్లాడడం తగదన్నారు.

'సంచార జాతులను ఆదుకోవాలి'

జడ్చర్ల: సంచార జాతులను ప్రభుత్వం ఆదుకోవాలంటూ సంచార జాతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని పరిషత్ కార్యాలయంలో నిర్వహించుకున్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంచారజాతులకు ప్రభుత్వం చేయూతనందించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని తదితర డిమాండ్‌లు చేశారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

జడ్చర్ల: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలంటూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు తొమ్మిదోరోజుకు చేరాయి. సమితి మండల అధ్యక్షుడు వినోద్ తదితరులు దీక్షలో కూర్చున్నారు.

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నిక

జడ్చర్ల: జడ్చర్ల పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా ఆయూబ్, ప్రధాన కార్యదర్శిగా మురళీ, కోశాధికారిగా శ్రీహరిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పడాలజగదీశ్, బాద్మిధృవకుమార్‌లు వ్యవహరించారు.

జేసీకి వల్లూరు గ్రామస్థుల వినతి

జడ్చర్ల: జడ్చర్ల మండలంలోని నక్కలబండతండా వద్ద వల్లూరు గ్రామాన్ని నిర్మించేందుకు స్థలాన్ని సేకరించి ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడుకు వల్లూరు-ఉదండాపూర్ రిజర్వాయర్ వల్లూరు గ్రామ కమిటీ సభ్యులు శుక్రవారం వల్లూరు గ్రామ శివారులో జేసీని కలిసి వినతిపత్రం అందించారు. గ్రామస్థులు వీరేష్, శ్రీను, వీరకుమార్, కేశవులు, గోపాల్‌రావు, శ్రీనివాసశర్మ, భిక్షపతి, ఆంజనేయులు తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

కలెక్టర్‌కు దర్పల్లి గ్రామస్థుల వినతి

నవాబ్‌పేట: మండలంలోని గురుకుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దర్పల్లి గ్రామాన్ని జిల్లా అధికారులు వెంటనే ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు గ్రామస్థులు రాములు, జంగయ్య, సత్తార్, తదితరులు వినతిపత్రం అందించారు.

తీగలపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

నవాబ్‌పేట: మండలంలోని తీగలపల్లి గ్రామంలో అంగన్‌వాడీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కాంతమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షురాలు కాంతమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో అనంతయ్య, గోపాల్ తదితరులున్నారు.

రోడ్డు విస్తరణ పనులకు నేడు శ్రీకారం

నారాయణపేట : 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులను శ నివారం రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఇటీవల మంత్రి కేటీఆర్ రో డ్డు విస్తరణ పనుల శంకుస్థాపన చేసిన విషయం తెలిసిం దే. పనులు పూర్తయితే పేటలో ట్రాఫిక్ సమస్య తీరనుంది.

'108'లో మహిళ ప్రసవం

నారాయణపేట : ఊట్కూర్ మండలం ఔసలోనిపల్లి కి చెందిన సువర్ణకు పురిటి నొప్పులు రాగా, గురువారం రా త్రి '108'లో పేట ఆస్పత్రికి తరలించారు. అయితే వెళ్తుండ గా అంబులెన్స్‌లోనే ప్రసవం అయ్యింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబీకులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కన్నుల పండువగా వరలక్ష్మి వ్రతాలు

నారాయణపేట : స్థానిక శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను కన్నుల పండువగా నిర్వహించారు. మహిళ లు కలశం, వస్త్రం, రాగిచెంబు, టెంకాయలతో వ్రతంలో పాల్గొన్నారు. అర్చకుడు ఊట్కూర్ శివానంద్ పురోహి త్ వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రబద్ధంగా వ్రతాన్ని నిర్వహించారు. ముఖ్య వక్తగా శాంతానంద్ పురోహిత్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ ఎం దత్తుచౌద్రి, పటేల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సిక్కిల్ గేరి, రామాలయం శిశుమందిర్‌లతో పాటు చౌడేశ్వరి ఆలయం, అశోక్‌నగర్, బహార్‌పేటలలో వరల క్ష్మి వ్రతాలను నిర్వహించారు. హంసవాహిని ఉన్నత పా ఠశాలలో అష్టలక్ష్మి వేషధారణలో చిన్నారులు విశేషంగా ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ ఎం శారదా రాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నారాయణపేట మండలం కొల్లంపల్లిలోని శిశుమందిర్‌లో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కొల్లం పల్లి, కోటకొండ శిశుమందిర్‌లలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున పూజలకు హాజరయ్యారు. అనంతరం భక్తు లకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఆయా కార్యక్ర మాల్లో లక్ష్మీనారాయణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ : స్థానికంగా చైతన్య, సాయి సరస్వతి, క్రాం తి, అక్షర తదితర పాఠశాలలోల వరలక్ష్మి వ్రతాలను ని ర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టా రు. ఆయా కార్యక్రమాల్లో జుట్ల శ్రీనివాస్‌గౌడ్, శశికళ, మ రాఠి నారాయణ, విజయలక్ష్మి, బోగం కాశీనాథ్, కాశయ్య, నారాయణ, లక్ష్మణ్, అన్నపూర్ణ, లక్ష్మీనారాయణ, భాస్కర్, మల్లయ్య, శాంతాబాయి, వేణుగోపాల్, రాజేశ్వర్ ఉన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

దామరగిద్ద : మండలంలోని వివిధ ఆలయాల్లో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. వీరభద్రేశ్వర దేవాలయం లో రుద్రాభిషేకం, త్రికాల పూజతో పాటు భక్తులకు తీ ర్థప్రసాదం పంపిణీ చేశారు.



పేటలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు



కలశాలతో వ్రతానికి హాజరైన మహిళలు



ధన్వాడలో వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

కస్తూర్బా పాఠశాలలో రక్షాబంధన్

ధన్వాడ : స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఏబీవీపీ, హిందూ వా హిని ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థినులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. కార్యక్రమంలో సుదర్శ న్ గౌడ్, గంగమ్మ, కురుమూర్తి, రామవేందర్, సతీష్, రవి ఉన్నారు.

గాయపడిన మహిళ మృతి

ధన్వాడ : హైదరాబాద్‌లోని బుద్వేల్ వద్ద గురువారం జరిగిన రో డ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ధన్వాడ మండలంలోని రాం కిష్టాయిపల్లి గ్రామానికి చెందిన నందిగామ మణెమ్మ(45) అదేరోజు రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందింది. శుక్రవారం రాంకిష్టాయిప ల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలికి భర్త రాంరెడ్డితో పాటు ముగ్గురు సంతానమున్నారు.

లోకాయపల్లిలో శ్రావణమాస పూజలు

నారాయణపేట రూరల్ : మండలంలోని ఎక్లాస్‌పూర్ శివారు లోని లోకాయపల్లిలో వెలసిన లక్ష్మమ్మ దేవాలయంలో శ్రావణ శుక్ర వారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వర లక్ష్మి వ్రతం చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

'కొత్తపల్లి తండాను పంచాయతీగా గుర్తించాలి'

నారాయణపేట రూరల్ : మండలంలోని శేర్నపల్లి పరిధిలో గ ల కొత్తపల్లి తండాను ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఆ తండావాసులు శుక్రవారం ఎంపీడీఓ వెంకటయ్యకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పాడువల్లి రాములు, భగవంతు, ఉ మాపతినాయక్, కిషన్‌నాయక్, చందర్‌నాయక్, జంపానాయక్, జము లనాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మిజిల్స్ రుబెల్లాపై అవగాహన

నారాయణపేట రూరల్ : మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై మండలం లోని కోటకొండ శిశుమందిర్‌లో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్‌రెడ్డి, సూపర్‌వైజర్ గోవిం దరాజు, సర్పంచ్ కెంచె అనసూయ, ఏఎన్‌ఎం యశోద పాల్గొన్నారు.

బాల్‌రాజ్‌గౌడ్‌కు సన్మానం

నారాయణపేట : తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన బాల్‌రాజ్‌గౌడ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహి ల్స్‌లోగల ఆయన నివాసంలో పేట గౌడ సంఘం నేతలు రమేష్‌గౌ డ్, మనోహర్‌ప్రసాద్‌గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్‌లు సత్కరించారు.

'15లోపు మరుగుదొడ్లను పూర్తి చేయాలి'

నారాయణపేట : స్వచ్ఛ భారత్ లో భాగంగా ఈనెల 15లోపు వ్య క్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానిక పుర అధికా రులను మున్సిపల్ డైరెక్టర్ శ్రీదేవి ఆదేశించారు. శుక్రవారం స్థానిక స బ్ కలెక్టరేట్‌లో నిర్వహించిన వీసీలో ఆమె అధికారులకు పలు సూచ నలు చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సురేష్, మేనేజర్ గంగాధర్, సైట్ ఇంజనీర్ రాజునాయక్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ ఉన్నారు.

'బిడ్డకు తల్లిపాలే అమృతం'

నారాయణపేట టౌన్ : బిడ్డకు తల్లిపాలే అమృతమని అంగన్ వాడీ కార్యకర్తలు అన్నారు. స్థానిక 20వ వార్డులోని 1, 2 కేంద్రాల్లో శు క్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో హేమ లత, జ్యోతిర్మయి, నారాయణమ్మ, లక్ష్మి, హైమావతి, సంగీత ఉన్నారు.

టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు

నారాయణపేట టౌన్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమం లో శ్రీపాద్, శివ, నర్సింహగౌడ్, చరణ్, నరేష్, సాయి పాల్గొన్నారు.

'హరితహారంలో యువత భాగస్వాములవ్వాలి'

నారాయణపేట టౌన్ : హరితహారంలో యువత భాగస్వాము లు కావాలని సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య చేయూత ఫౌండేషన్ సభ్యుల ను కోరారు. స్థానిక సబ్ కలెక్టరేట్‌లో శుక్రవారం ఆ సంస్థ సభ్యులతో ఆయన సమావేశమై మాట్లాడారు. స్థానికంగా మొక్కలను నాటి వా టిని రక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. దీనికి సంస్థ సభ్యులు స్పం దించి పట్టణంలోని 6, 8వ వార్డుల్లో మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం తరపున గుంతలు తవ్విస్తామని, మొక్కల పంపి ణీని పుర కమిషనర్ సురేష్ చూసుకుంటారని సబ్‌కలెక్టర్ అన్నారు.

'పచ్చదనంతోనే పర్యావరణం'

నారాయణపేట రూరల్ : పచ్చదనంతోనే పర్యావరణం సాధ్య మవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీ ఓ వెంకటయ్య అన్నారు. మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో శుక్రవారం హరితహారంపై నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో 40వేలకు తగ్గకుండా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ తిప్పమ్మ, ఏపీఓ స్వామి తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి'

కోయిలకొండ రూరల్ : ప్రజలకు మాయమాటలు చె ప్పుకుంటూ టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇప్ప టి నుంచి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని గ్రంథాల య మాజీ చైర్మన్ రెడ్డిగారి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలం లోని కొత్లాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కా ర్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నిక ల సమయంలో ఇచ్చిన హామీలన్నీ పాలకులు గాలికొదిలార ని ఆరోపించారు. కోయిలకొండ మండలంలో నిర్మించిన భగీ రథ వాటర్‌గ్రిడ్ ప్లాంట్ కాంగ్రెస్ హయాంలో మంజూరైనద ని, ఇప్పుడు మేము చేశామని టీఆర్‌ఎస్ ప్రభుత్వం గొప్ప లు చెప్పుకుంటుందన్నారు. ఇప్పుడు కేసీఆర్ మాటలపై ప్ర జలకు నమ్మకం పోయిందన్నారు. అనంతరం వందకు పైగా వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరి న వారిలో అశోక్, నర్సింములు, కృష్ణయ్యగౌడ్, శివకుమార్, వెంకటయ్య, బుచ్చన్న, బాబు తదితరులున్నారు. కార్యక్రమం లో సయ్యద్ సమీమ్, యాదవ్‌కుమార్, గౌస్, రాజునాయక్, రామునాయక్, లక్ష్మణ్‌నాయక్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

వీఆర్వో పోస్టులను భర్తీ చేయాలని ధర్నా

ధన్వాడ : మండలానికి రెగ్యులర్ తహసీల్దార్‌ను నియ మించాలని, ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను భర్తీ చేయాల ని డిమాండ్ చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. 11 గ్రామ పంచాయతీలకు ముగ్గురు వీఆర్వోలు మాత్రమే ఉన్నారని, మండలంలో ఖాళీగా ఉన్న ధన్వాడ, మందిపల్లి, గున్ముక్ల, గోటూర్, కొండాపూర్ వీఆర్వో పోస్టుల ను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీటీ రమణారావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటూర్ సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నరహరి, వింజ్ అధ్యక్షుడు నిరంజన్ రె డ్డి, నాయకులు జుట్ల సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సో హెల్ అహ్మద్, శాంతికుమార్, నాసర్, నరేందర్‌గౌడ్, షేక్ అహ్మద్, నర్సిములు, ఖాజాపాషా, రాజుగౌడ్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తమ్ముడి మృతిపై అన్న ఫిర్యాదు

ధన్వాడ : మండల కేంద్రంలో ఉరి వేసుకొని చనిపోయి న తన తమ్ముడు రఘునాథ్‌రెడ్డి(35) అనుమానస్పద మర ణంపై అన్న శేఖర్‌రెడ్డి శుక్రవారం ధన్వాడ పోలీసులకు ఫి ర్యాదు చేశాడు. తన తమ్ముడు లారీ నడుపుతూ నెలకు రూ.20వేలు సంపాదిస్తున్నాడని, ఆత్మహత్య చేసుకునే పిరికి వాడు కాదని, ఆయన్ను భార్య చెన్నమ్మ, ఆమె సోదరుడు క లిసి హత్యచేసి ఉంటారని, ఇప్పుడు దాన్ని ఆత్మహత్యగా చి త్రీకరిస్తున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. ఈ సంఘట నపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి తమకు న్యాయం చేయా లని ఆయన కోరారు. అనుమానస్పద స్థితిలో మృతిచెందిన రఘునాథ్‌రెడ్డి శవాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శుక్రవారం నారాయణపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఉరి వేసుకున్న ఇంటిని సీఐ సోమనాథం, ఎస్సై జములప్ప శుక్రవారం సందర్శించారు. ఈ సంఘటనపై మరికల్ సీఐ, ఎస్సైల సారథ్యంలో దర్యాప్తు కొనసాగిస్తున్నామని హెడ్ కా నిస్టేబుల్ కిషన్ దాస్ తెలిపారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	ఇదేం దయ్యం
బాబా 35 ఎంఎం	వశం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌళకాయ	30

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.29,600
కిలో వెండి	రూ.39,500

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

ప్రశాంతంగా ఐటీఐ పరీక్షలు

భూత్పూర్: మండల కేంద్రంలో ఉన్న పాలమూరు ఐటీఐ కళాశాలలో ఈ నెల 3వ నుంచి ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఎలక్ట్రీషియన్ , ఫిటర్, సివిల్, డిజిల్ మెకానిక్, టైలరింగ్ ట్రేడ్‌లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 25 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆయన తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

దేవరకద్ర: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీవో కొమరయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్లకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలోని 8 మండలాలకుగానూ 1లక్ష 83 వేల 833 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. భూత్పూర్‌లో 30,541, దేవరకద్ర 34,205, మహబూబ్‌నగర్ రూరల్ 2,991, అడ్డాకుల 15,270, మదనపూర్ 18,896, మూసాపేట్ 14,959, చిన్నచింతకుంట 27,000, కొత్తకోట 39,977 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకిష్టన్న, ఈవో పీఆర్‌డీ శ్రీనివాస్‌రెడ్డి, ఉప తహసీల్దార్ సిరాజుద్దీన్ , వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

దేవరకద్ర: మండలంలోని నూతనంగా నిర్మించిన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, వంటి కార్యక్రమాలను నిర్వహించారు. 41 రోజుల పాటు లలిత సహస్రపారాయణం, హనుమాన్ చాలిసా, వాసవీ కన్యకాపరమేశ్వరి పురాణం వంటి కార్యక్రమాలను ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్యసంఘం మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షకు
యువజన సంఘాల మద్దతు

భూత్పూర్: మాదిగలను ఏ.బీ.సీ.డీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు అమిస్తాపూర్ గ్రామానికి చెందిన నవచైతన్య యువజన సంఘం యువకులు మద్దతు పలికారు. వచ్చే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని యువకులు డిమాండ్ చేశారు.

వర్గీకరణ జరిగే వరకు పోరాటం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణయ్య మాదిగ

మూసాపేట: ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణయ్య మాదిగ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై దీక్షను ప్రారంభించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జీ సురేందర్ మాదిగ, మండల కన్వీనర్ పుర్ర కురుమూర్తి మాదిగ, నాయకులు రాములు, యం.నర్సింహులు, గ్రహణాకర్, నాగయ్య, నాగరాజు, కాశన్న, బాలయ్య,యాదయ్య, రాఘవేందర్, మన్నెం, మహేందర్ పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

కరుణించని వరుణుడు

భూత్పూర్: ఖరీఫ్ సాగుపై ఎన్నో ఆశలతో రైతులు ఎదురుచూస్తు న్నారు. కానీ వరుణుడు కరుణించ డం లేదు. మండలంలో ఉన్న చెరు వులు, కుంటలు నిండక దాదాపు 18 సంవత్సరాలు అవుతోంది. ఈ చెరువుల కింద ఆయకట్టు ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనా ప్రకారం 4195 వేల ఎకరాల్లో ప్రతి ఏటా వరి, ఇతర పంటలు పండుతోంది. దాదాపు కొన్ని వేల కుటుంబాలు ప్రతి యేటా ఖరీఫ్, రబీసాగుకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరు బావుల కింద సాగు చేసుకునే రైతుల పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతోంది. వెయ్యి ఫీట్లు బోర్లు వేసినా చుక్కనీరు కూడా బయటికి


నీళ్లు లేక ఎండి పోయిన మొగుళ్ల చెరువు

రాని పరిస్థితి ఉందంటే భూగర్భజలాల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది ఖరీఫ్ సాగులో ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న, జొన్న, ఇతర పంటలను సాగు చేస్తున్నారు. ఖరీఫ్ చివరిలోనైనా వర్షాలు బాగా కురిసి చెరువులు, కుంటలు నిండితే రబీ సాగులో పంటలు పండుతాయని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

చెరువు కింద రెండు పంటలు ఉండేవి


నా చిన్నతనంలో వర్షాలు బాగా పడి చెరువులు, కుంటలు నిండేవి. యాసంగి, కత్తెర రెండు పంటలు చెరువుల కింద పండేవి. ఈ మధ్యన వర్షాలు లేక చెరు వులు పూర్తి స్థాయిలో నిండ డం లేదు.

జంగయ్య రైతు, గోప్లాపూర్

పంటలు పండని పరిస్థితి


చెరువులు నిండక చానా ఏండ్లు అవుతోంది. నీళ్లు లేక పంటలు పండని పరిస్థితి ఏర్పడింది. జీవాలకు గడ్డిలేదు. కనీసం తాగడానికి నీళ్ళు కూడా దొరకడం లేదు. ఇంత పాపం నా జీవితంలో సూడలేదు. ఎట్ల బతకాలో ఏమో అర్థం కావడం లేదు.

చిన్న వెంకటయ్య, రైతు, గోపన్నపల్లి

విద్యుదాఘాతంతో
రెండు గేదెల మృతి


మృతి చెందిన గేదె

అడ్డాకుల: విద్యుదాఘాతానికి గురై రెండు గేదెలు మృతి చెందిన ఘటన అడ్డాకులలోని కందూరు గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన మందడి శేఖర్‌రెడ్డి అనే రైతు తన గేదెలను పాఠశాల ప్రాంగణంలో మేపుతున్నాడు. సాయంత్రం ఓ మోస్తారు గాలి వీచడంతో చెట్ల కొమ్మలు తగిలి వైర్లు తెగి కింద గడ్డిమేస్తున్న గేదెలపై పడ్డాయి. తీగలకు కరెంటు సరఫరా అవుతుండటంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయాన్ని గ్రహించిన రైతు గ్రామస్థుల సహకారంతో ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేయించాడు. శేఖర్‌రెడ్డిని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం


వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

భూత్పూర్: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆల యంలో శుక్రవారం వీహెచ్ పీ మాతృ మండలి ఆధ్వర్యంలో వరలక్ష్మీ సామూహిక వ్రతాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతాన్ని ఆచ రించిన వారికి అన్ని శుభాలు జరుగుతాయని, ఆలయ పెద్దలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి భజన మండలి భక్తులు కృష్ణయ్యగౌడ్, అంజయ్యగౌడ్, విజయ్, మాతృమండలి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంటలో

రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా చిన్నచింతకుంట మండలం లోని ప్రధాన ఆలయాల్లో, వరలక్ష్మి వ్రతాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అడ్డాకుల/మూసాపేటలో

పవిత్ర శ్రావణమాసంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను అడ్డాకుల, మూసాపేట మండలాల ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. లక్ష్మిదేవిని అలంకరించి పురోహితుల వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని ఆరాధించారు. మూసాపేట మండలం నందిపేట గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం పురోహితుడు రామాచారి పాల్గొని స్థానిక పోచమ్మ గుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఆలయాలకు వివిధ గ్రామాల మహిళలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు అధిక సంఖ్యలో వచ్చారు.

సామూహిక సెలవులకు
బీసీ ఉపాధ్యాయ సంఘం మద్దతు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: సీపీఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి చేపట్టబోయే సామూహిక సెలవులకు బీసీ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు తెలిపారు. శుక్రవారం అందుకు సంబంధించిన తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు అతనికి వినతిపత్రం అందజేశారని, అందుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈఏరాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇంటర్వ్యూ

రైతులు
ఒకే పంటపై ఆధారపడకూడదు

ఫనిషా మండల వ్యవసాయాధికారి


భూత్పూర్: ఖరీఫ్‌లో పంటలు సాగు చేసుకునేటప్పుడు రైతులు ఒకే పంట సాగుపై ఆధారపడకుండా 4, 5 రకాల పంటలు సాగుచేసుకున్నట్లయితే ఆహార పంటలతో పాటు వాణిజ్య పంటలతో లాభం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి ఫనిషా రైతులకు సూచించారు. ఆవిడ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు.

ఈ సారి ఏయే పంటలు రైతులు ఎక్కువగా సాగు చేశారు ?

ఖరీఫ్ సాగులో రైతులు ఎక్కువగా పత్తిపంటను సాగు చేశారు. గతంలో మొక్కజొన్న, జొన్న, కందులు సాగుచేస్తే ఈ సారి మాత్రం పత్తి వాణిజ్యపంటగా రైతులు పత్తిసాగును ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. వర్షాలు లేక పంటలు వాడు ముఖం పట్టాయి.

రైతులకు ఎలాంటి ఎరువులు వాడాలో తెలియడం లేదు ఎందుకు ?

గతంలో భూసార పరీక్షా కేంద్రాలు పట్టణాల్లో ఉండడంతో సమయానికి ఫలితాలు అందేవి కాదు. అయితే ఈ సారి మాత్రం మండలాలో తాటికొండ, భూత్పూర్ రెండు చోట్ల భూసార పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

రాయితీపై ఏయే విత్తనాలు అందించారు? విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచారా ?

సింగిల్‌విండో రైతు సంఘం ఆధ్వ ర్యంలో రాయితీ విత్తనాలను బీపీటీ సోన మసూరి, కందులు, మొక్క జొన్న, జీనుగ విత్తనాలు అందుబాటు ఉంచి అందించడం జరిగింది.

15.8 అడుగులకు చేరిన
కోయిల్‌సాగర్ నీటి మట్టం


దేవరకద్ర: జిల్లాలోని కోయిల్‌సాగర్ నీటి మట్టం శుక్రవారం సాయంత్రం నాటికి 15.8 అడుగుల వద్ద నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు పర్యవేక్షకుడు లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జూరాల నుంచి నీరు రావడంతో ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడంతో క్రమ క్రమంగా నీటిమట్టం పెరుగుతుందని ఆయ న తెలిపారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నిన్నుకోరి

కూరగాయల ధరలు


రూపాయల్లో..

పచ్చిమిర్చి	90	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	30	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	10
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

ఆంధ్రజ్యోతి
మక్తల్
8
మహబూబ్‌నగర్ ♦ శనివారం 5 ఆగస్టు 2017
మక్తల్ ၊ ఊట్కూరు ၊ నర్వ ၊ మాగనూరు ၊ కృష్ణ ၊ కోస్గి ၊ మద్దూరు

సినిమా గైడ్

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : గౌతమ్‌నంద

ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ప్రత్యేక పూజల్లో మహిళలు

ఊట్కూర్: శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఉపవాసాలతో లక్ష్మీదేవికి ఇష్టమైన వంటకాలు చేసిన మహిళలు ఇంట్లో పూజల అనంతరం శిశుమందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పురుషోత్తం, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

మక్తల్‌లో: శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక షిర్డీసాయి, కన్యకాపరమేశ్వరి, సరస్వతి శిశు మందిర్‌లలో వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాగనూర్‌లో: కర్ణాటకలోని యాద్గీర్ తాలుకా కుంటిమారి శివారు దత్తపురం దత్తసాయి మందిరంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని వల్లభాపురం పీఠాధిపతి శ్రీరామ ప్రసన్నానంద సరస్వతి స్వామిజీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, డా.నారాయణరెడ్డి, పూజారిమధు, రఘు, ట్రస్ట్ సభ్యులు శంకరమ్మ, భక్తులు పాల్గొన్నారు.

కోస్గిలో: శ్రావణమాసంలో ఇంటింటా జరిగే వరలక్ష్మీ వ్రతాలను పట్టణంలోని మహిళలు నియమ, నిష్టలతో నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం, ఇళ్లల్లో వరలక్ష్మీ వ్రతాలను చేపట్టారు. వరలక్ష్మీ వ్రతాలు చేపట్టిన మహిళలు తోటి మహిళలకు వాయినాలు అందించి, ఆశీర్వాదాలు పొందారు.


మక్తల్ మండలం దత్తపురంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

నేడు కృష్ణకు ఎమ్మెల్యే చిట్టెం రాక

కృష్ణ: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ప్రారంభించేందుకు శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి రానున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివప్ప, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడలు శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

కొత్తపల్లిలో వాటర్‌ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

మాగనూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి భూమిపూజ చేస్తారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

మక్తల్: మండలంలోని జక్లేర్‌లో శనివారం ఉదయం 10గంటలకు బీజేపీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించతలపెట్టినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివరాంరెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, నిగిరెడ్డి, నియోజక వర్గ ఇన్ చార్జి కుర్వహన్మంతు తదితరులు హాజరవుతారని, పార్టీ శ్రేణులు సమావేశానికి విధిగా హాజరు కావాలని వారు కోరారు.

రేపు బిజ్వార్‌లో...

ఊట్కూర్: మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఆదివారం ఉదయం 10గంటలకు భారతీయ జనతా పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించతలపెట్టినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి హెచ్.నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న సమావేశానికి పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ విధిగా హాజరు కావాలని వారు కోరారు.

తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల తనిఖీ

నర్వ: జడ్పీ సీఈవో కొమురయ్య శుక్రవారం స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ సమస్యలను, భూరికార్డులను సరి చేసుకోవాలని తహసీల్దార్ జయసుధకు సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, ఎంపీడీఓ రాఘవకు పలు సూచనలు తెలిపారు. సీఈవో వెంట డీటీ వాసుదేవ, ఆర్ఐ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బ్యాంకు సేవలపై రైతులకు అవగాహన

మద్దూర్: బ్యాంకు సేవల వినియోగంపై నాబార్డు ఆధ్వర్యంలో గుండుమాల్ ఏపీజీవీబీ అధికారులు మండలంలోని నిడ్జింతలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ బ్యాంకు ఎఫ్ఎల్‌సీ శివకుమార్, మేనేజర్ దేవేందర్‌లు బ్యాంకు సేవలను ఏ విధంగా వినియోగించుకోవాలి, ప్రభుత్వం అందిస్తున్న వివిధ స్కీంల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్.రాజశేఖర్‌రెడ్డి, బ్యాంక్‌మిత్ర విజయ్‌కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి బుక్కులు పంపిణీ


కూలీలకు ఉపాధి బుక్కులు అందిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

మద్దూర్: జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం నూతనంగా సరఫరా చేసిన 1,115 పని బుక్కులను మద్దూర్ గ్రామానికి చెందిన కూలీలకు ఎంపీపీ సంగీతశివకుమార్, సర్పంచ్ వెంకటయ్యలు శుక్రవారం అందించారు. కూలీలు నిర్దేశిత పనిదినాలను పూర్తిచేసి ఉపాధి పొందాలని ఈ సందర్భంగా వారు సూచించారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి మేటీలు, కూలీలు పాల్గొన్నారు.

మండలంలో వర్షాలు

ఆనందంలో అన్నదాతలు

ఊట్కూర్: మండలంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసింది. దాదాపు నెలరోజుల నుంచి వానలు రాక మొక్కలన్నీ వాడుముఖం పట్టడంతో రైతులు ఒకింత ఆందోళన చెందారు. పంట నష్టపోతామనుకున్న తరుణంలో బుధవారం రాత్రితో పాటు, శుక్రవారం కూడా వర్షం కురువడంతో పంటలకు జీవం పోసినట్లయిందని రైతులు పేర్కొన్నారు. కాగా, మండలంలో శుక్రవారం 3 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.


చిన్నపొర్లలో కురిసిన వానతో కంది పొలంలో నిలిచిన నీరు

• ఇంటర్వ్యూ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పీహెచ్ సీ వైద్యాధికారి

డా.నరేష్‌చంద్ర



ఊట్కూర్ : వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి చికిత్సలు చేసుకోవాలని ఊట్కూర్ పీహెచ్ సీ వైద్యాధికారి డా. నరేష్‌చంద్ర అన్నారు. శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో సీజనల్ వ్యాధుల గురించి వివరించారు.

వర్షాకాలంలో ఏఏ వ్యాధులు వస్తాయి.?
మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులు వస్తాయి.

వీటిని ఎలా నివారించవచ్చు?
ప్రజలు తాము శుభ్రంగా ఉండడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

వ్యాధుల నివారణకు మీరిచ్చే సూచన ఏంటి.?
నీటిని వేడిచేసి తాగాలి. పరిసరాల్లో మురుగునీరు చేరకుండా చూడాలి. దోమలు రాకుండా తెరలు వాడాలి.

మిజిల్స్, రుబెల్లా వ్యాధి ప్రచారం ఎలా కొనసాగుతోంది.?
గతంలో పుట్టగానే 9 నెలల నుంచి 16 ఏళ్లలోపు వారికి మిజిల్స్ టీకాలు ఇచ్చేవారం. వీటిని రాష్ట్రంలో ఈనెల 17నుంచి ప్రారంభిస్తున్నాం. ఈ వ్యాక్సిన్ లను వేసుకోవాలని మండల స్థాయిలో ప్రచారం చేశాం.

రుబెల్లాతో పిల్లలకు జరిగే నష్టం ఏమిటి?
15ఏళ్లలోపు పిల్లలకు దీన్ని తప్పక వేయించాలి. ఈ వ్యాక్సిన్ వేయకుంటే పెద్దవారైన తర్వాత మహిళలకు పుట్టబోయే పిల్లలు అంగవైకల్యంతో పుడతారు. వీటి నివారణకు టీకాలు తప్పక వేయాలి.

రోగులను ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి కదా.?
ఆసుపత్రుల్లో చేయాల్సిన వైద్యం చేస్తున్నాం. ఇక్కడ వసతులు లేని కారణంగా ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నాం. ప్రైవేటు ఆసుపత్రులకు పంపడం లేదు.

కేసీఆర్ కిట్లు ఎన్ని ఇచ్చారు.?
జూన్ 2నుంచి ఇప్పటివరకు 29 కాన్పులు కాగా, మొదటి, రెండు కాన్పులకు కిట్లు ఇవ్వాలి. ఇలా 17 మందికి కిట్లు ఇచ్చాం.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మక్తల్: స్థానిక 14వ వార్డులో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ భాగ్యమ్మ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు కావలితాయప్ప, వార్డు సభ్యులు అజ్గర్‌అలీ, అన్వర్ పాషా తదితరులున్నారు.

'తొమ్మిది సరుకులు పంపిణీ చేయాలి'

కృష్ణ: రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సరుకులను తొమ్మిదికి పెంచి పంపిణీ చేయాలని పీవైఎల్ మండల సంఘం ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం రెవెన్యూ కార్యాలయ అధికారి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రమందించి, మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఆనంద్, తాయప్ప, రమేష్, వెంకటేష్ తదితరులున్నారు.

డీజిల్ దొంగల అరెస్టు


డీజిల్ దొంగలతో ఎస్సై, సిబ్బంది

కృష్ణ: హైదరాబాద్-రాయిచూర్ జాతీయ రహదారిపై నిలిపిన లారీలు, టిప్పర్లకు సంబంధించి డీజిల్ ట్యాంకులను ధ్వంసం చేసి, ఆయిల్ చోరీ చేస్తున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి పేట కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై రామకృష్ణ శుక్రవారం తెలిపారు. మంగళవారం రాత్రి టై రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నర్వ మండలం బుడగాన్ తండాకు చెందిన రాములునాయక్, ముడావత్ సురేష్ అలియాస్ దేశముదురులు పట్టుబడినట్లు వివరించారు. రాయిచూర్ నుంచి కారులో వస్తున్న వీరిని ఆపేందుకు యత్నించగా ఆపకుండా వెళ్లడంతో వారి కారును వెంబడించి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరి నుంచి ఐకాన్ కారు, 60 లీటర్ల డీజిల్‌ను పట్టుకున్నామన్నారు. వీరి నుంచి డీజిల్‌ను కొనుగోలు చేసిన ఆనంపల్లి భీమప్పను సైతం అరెస్టు చేశామన్నారు.

రైతు సహకార సంఘం ఎన్నిక

కోస్గి: వ్యవసాయంలో ఆధునాతన పద్ధతులను తెలియజేసేందుకు రైతు సహకార సంఘం సహాయ సహకారాలను అందిస్తుందని రైతు సంఘం మండల నూతన అధ్యక్షుడు విద్యాసాగర్ తెలిపారు. శుక్రవారం కోస్గిలో 5వ వార్షిక మహాసభను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 150 మంది రైతులు సమావేశంలో పాల్గొని, రైతు సంఘాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా విద్యాసాగర్, కార్యదర్శిగా ముక్తిపాడుమల్లప్ప, కోశాధికారిగా గున్నమ్మలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వాసన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో రైతులకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లక్ష్మణ్, తిమ్మయ్య, అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కళాశాల కమిటీ ఎన్నిక

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ మండల కమిటీని పరిషత్ మండల కన్వీనర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా అంజనేయులు, మహిళ విభాగం అధ్యక్షురాలిగా అర్చనతో పాటు, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

16వ రోజుకు చేరిన దీక్షలు

మక్తల్: మక్తల్ తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు శుక్రవారం 16వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో సమితి నాయకులు కర్రెంజి, నరేందర్, సర్పంచ్ ఊసెనప్ప, నారాయణ, చెన్నప్ప, నందకుమార్, అంజప్ప, రాజు, అర్జున్ గౌడ్, గోకరిసాయప్ప, సిద్దప్ప, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

నర్వలో : స్థానిక తహసీల్ ముందు చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు నాల్గో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుడిసె వెంకటయ్య, చంద్రకాంత్, వెంకటేష్, అరుణ్‌కుమార్, రాములు, అంబన్న, శ్రీనివాసులు తదితరులున్నారు.

108లో మహిళ ప్రసవం

మక్తల్: మాగనూర్ మండలం అడవిసత్యారం గ్రామానికి చెందిన అరుణఅంజప్ప శుక్రవారం 108లో మగబిడ్డను ప్రసవించింది. మహిళను మక్తల్ ఆసుపత్రికి తరలిస్తుండగా వడ్వాట్ స్టేజీ వద్ద ఆమె ప్రసవించినట్లు డీఎంటీ భీంరెడ్డి, పైలట్ కురుమూర్తిలు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛనX , మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏసీటీఓ ఇంటిపై ఏసీబీ దాడులు

- ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా నమోదైన కేసు
- ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో ఏసీటీఓ, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో దాడులు

జడ్చర్ల /(ఆంధ్రజ్యోతి)నాగర్‌కర్నూల్: ఏసీటీఓ బత్తిని సురేందర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఆదాయానికి మించి ఆస్తు లున్నట్లుగా కేసు నమోదు చేసి, ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో శుక్రవారం జడ్చర్లలో దాడులు నిర్వహించారు. ఏసీటీఓ ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లల్లో 8 బృందాలుగా ఏసీబీ అధికారులు ఉదయం 6గంటల ప్రాంతంలో ఏకకాలంలో దాడిచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ సురేందర్‌గౌడ్ వాణిజ్యపన్నులశాఖ కార్యాలయంలో 1986లో నిజామాబాద్ జిల్లాలో అటెండర్‌గా చేరి పదోన్నతిపై నాగర్‌కర్నూల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా, మహబూబ్‌నగర్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా, ప్రస్తుతం జడ్చర్లలో ఏసీటీఓగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా స్పష్టమైన సమాచారం మేరకు, విచారణ చేపట్టి, కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. జడ్చర్లలో ఏసీటీఓ నివాసం ఉంటున్న ఇంటితోపాటు నూతనంగా నిర్మించిన ఇల్లు, మహబూబ్‌నగర్‌లో కుమార్తె, అల్లుడు నివాసం ఉంటున్న ఇంట్లో, మండలంలోని చెర్లపల్లిలో, నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం మారేపల్లిలో, నాగర్‌కర్నూల్ పట్టణంలోని వియ్యంకుడి ఇంట్లో, నల్గొండ జిల్లా మోతెలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌గౌడ్ ఇంట్లో, జడ్చర్లలోని సీటీఓ కార్యాలయంలో దాడులు నిర్వహించినట్లు వివరించారు. ఈ దాడుల్లో జడ్చర్లలో ఏసీటీఓ సురేందర్‌గౌడ్‌తోపాటు ఆయన భార్య ఇందిర, కుమారుడు శ్రీకాంత్‌గౌడ్, కుమార్తెలకు సంబంధించిన 2 మూడంతస్తుల భవనాలు, 7ఓపెన్‌ప్లాట్లు, 40ఎకరాల వ్యవసాయభూమి, వివిధబ్యాంకుల్లో 8లక్షల,20వేల బ్యాలెన్స్, దాదాపు 6లక్షలపైచిలుకు ఇన్సూరెన్స్ ప్రీమియం, రెండు కార్లు, 1300 గ్రాముల వెండి వస్తువులు, 57తులాల బంగారు ఆభరణాలున్నట్లు గుర్తించామన్నారు. 57తులాల బంగారు ఆభరణాల్లో 27తులాల ఆభరణాలు కోడలికి సంబంధించినవి ఉన్నాయని, ఏసీటీఓకు సంబంధించి 30తులాల బంగారు ఆభరణాలను మాత్రమే లెక్కలోకి తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం గుర్తించిన వాటి వివరాలతో పాటు ఇంకా విచారణ సాగిస్తున్నామన్నారు. కాగా తనపై కావాలనే కొందరు కుట్రపన్ని ఇరికించారని, తన ఆస్థులకు సంబంధించిన అన్ని లెక్కలు ఉన్నాయని ఏసీటీఓ సురేందర్‌గౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ రవికుమార్, ఇన్‌స్పెక్టర్‌లు రమేశ్ రెడ్డి, మంజుల, వెంకటేశ్, సుదర్శన్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.


తిమ్మాజిపేట మండలం మారెపల్లిలో సురేందర్‌గౌడ్ ఇంట్లో వివరాలు సేకరిస్తున్న ఏసీబీ అధికారులు


జడ్చర్లలో ఏసీటీఓ సురేందర్‌గౌడ్‌తో విచారణ నిర్వహిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్

నాగర్‌కర్నూల్‌లోని నల్లవెల్లిరోడ్డు నాగర్‌కర్నూల్ మోడల్ స్కూల్ సమీపంలో నివసిస్తున్న సురేందర్ గౌడ్ వియ్యంకుడు రామనX గౌడ్ ఇంటిలో ఏసీబీ ఇనX స్పెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. రామనX గౌడ్ ఇంటిలో లభ్యమైన డాక్యుమెంట్లను పరిశీలించారు. మారెపల్లిలో సురేందర్‌గౌడ్ సన్నిహితుడు చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇంట్లో కూడా తనిఖీలు కొనసాగాయి. ఏసీబీ అధికారులు దాదాపు కోటి రూపాయల ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఇంకా వివిధ ఆస్తులకు సంబంధించి డాక్యుమెంట్ల పరిశీలన జరుగుతున్నందున అధికారులు పూర్తి స్థాయి సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరించారు.

పీఆర్ ఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

మహబూబ్‌నగర్ క్రైం: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంచాయతీరాజ్ ఈఈ మురళీధర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పద్మావతి కాలనీలోని ఈఈ ఇంట్లో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న కారణంగా జడ్చర్లలోని ఏసీటీఓ బత్తిని సురేందర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అందులో భాగంగానే ఆయన అల్లుడైన మురళీధర్‌గౌడ్ ఇంట్లో సోదాలు చేశారు. ఈ సోదాలో సురేందర్‌గౌడ్ ఆస్తులకు సంబంధించినవి ఏమీ దొరకలేదని, అకౌంట్ నెంబర్లు స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

వేధింపులు భరించలేం..!

మహబూబ్‌నగర్ : ఆ అధికారి వేధింపులు భరించలేకపోతున్నాం.. ఫైల్ కదలాలంటే గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది.. చులకనగా మాట్లాడతారు.. మహిళలు అని కూడా చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడతారు.. ఆ అధికారిని కలవడానికి వచ్చిన ఆయన బంధువులు, స్నేహితుల ముందే మహిళా ఉద్యోగులను చులకనగా మాట్లాడతారు.. వారిని రిసీవ్ చేసుకోకుండా ఎక్కువసేపు నిలబెట్టడం వంటి చర్యలు ఎదురవుతున్నాయి... మహిళల ముందు ద్వంద్వార్థాల మాటలతో విసుగు చెందిన ఆ ఉద్యోగులంతా మూకుమ్మడిగా జిల్లా అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు... అందరి ఫిర్యాదులు తీసుకున్న ఆ అధికారి వ్యక్తిగతంగా దర్యాప్తు చేస్తున్నారు... దీనిపై ఉన్నతాధికారులకు నేడోరేపో నివేదిక సమర్పించనున్నారు...

అది జిల్లా పోలీసు కార్యాలయం.. పోలీస్‌బాస్ అక్కడే కొలువుదీరతారు.. ఇక్కడి నుంచి అన్ని స్థాయిల పోలీసు అధికారులకు ఆదేశాలు వెళతాయి... అలాంటి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఓ అదికారి నుంచి వేధింపులు, ఛీత్కారాలు ఎదుర్కొంటున్నారు... జిల్లా అంతటా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చే వారిని మర్యాదగా రిసీవ్ చేసుకొని కూర్చోబెట్టి, మంచినీరు ఇవ్వాలని చెబుతున్న అధికారులు సొంత కార్యాలయంలో పనిచేసే సిబ్బందికే ఇబ్బందులు తప్పని పరిస్థితులు నెలకొనడంతో తలలు పట్టుకోవాల్సి వస్తోంది.

జిల్లా పోలీసు కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో పనిచేసే ఓ అధికారి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రెండ్రోజుల క్రితం జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరికి అక్కడ పనిచేసే ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులలో ఉన్న తీవ్రతను గుర్తించిన ఆమె అక్కడ పనిచేసే 22 మంది ఉద్యోగులతో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నారు. ఇందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు.. దాదాపు అందరూ ఆ అధికారికి వ్యతిరేకంగానే ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది.. ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ ఒకట్రెండు రోజుల్లో డీజీపీకి నివేదిక ఇచ్చే అవకాశాలున్నాయి.. ఆయనపై గతంలోనూ ఫిర్యాదులు రాగా 15 రోజుల క్రితం పద్ధతి మార్చుకోవాలని ఎస్పీ మెమో జారీ చేశారు. డీపీఓ కార్యాలయంలో మూడ్రోజులుగా ఇదే విషయం హాట్‌టాపిక్‌గా మారింది..

- షాద్‌నగర్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ జీపీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా అతని పట్ల దురుసుగా వ్యవహరించడంతో ఆ కానిస్టేబుల్ ఎస్పీని కలిసి తన బాధను వ్యక్తపరిచాడు. మహిళా ఉద్యోగులు సంతకాల కోసం వెళితే సంతకాలు చేయకుండా ఒకటికి నాలుగుసార్లు తిప్పుకోవడం, వారిని గంటల తరబడి నిలబెట్టుకోవడంతో ఇక్కడ పనిచేయలేమని ఉన్నతాధికారికి చేసిన ఫిర్యాదులో గోడెళ్ళబోసుకున్నట్లు తెలుస్తోంది. మెడికల్ బిల్లులకు సంబంధించిన ఫైళ్లు టేబుల్‌పైకి వెళితే నేరుగా మెడికల్ బిల్లులు పెట్టుకున్న వ్యక్తికి ఫోనX చేసి సెటిల్ చేసుకోవడం, రిటైర్డ్ అయిన ఉద్యోగులు తమకు రావలసిన ప్రయోజనాలకు సంబంధించి ఫైల్‌పై సంతకాలకు వెళితే వారిని ఇతర ప్రయోజనాలు ఆశించి సంతకాలు చేయకుండా తిప్పుకోవడం వంటి వేధింపులకు గురిచేయడంతో కొద్దికాలంగా సిబ్బంది తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తనకు నచ్చిన వారి ఫైల్‌ను వెంటనే పంపిస్తూ, నచ్చని వారి ఫైళ్లను పెండింగ్‌లో పెడతారు. సిబ్బందితో పాటు హోంగార్డులను అరె, తొరే అంటూ మర్యాద లేకుండా మాట్లాతారని సిబ్బంది వాపోతున్నారు. తనకు వెహికల్ అలాట్ లేకున్నా వెహికల్ కోసం సంబంధిత సెక్షనX అధికారులపై ఒత్తిడి చేస్తారు. తీరా వెహికల్ ఇచ్చాక అదిబాగా లేదంటూ సతాయిస్తుంటారు.. ఇలా పలువురు చేసిన ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ మరో మారు వ్యక్తిగతంగా విచారణ చేస్తున్నారు. సమ గ్ర నివేదికను తయారు చేసిన తర్వాత ఉన్నతా ధికారులకు నివేదించనున్నారు. దీనిపై ఉన్నతాధి కారులు ఏ విధంగా స్పందిస్తారన్నదే తేలాల్సి ఉన్నది.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పెబ్బేరు:చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు సంతబజార్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెం దిన తెలుగు బాలస్వామి (53)అనే వ్యక్తి గురువారం రాత్రి పెబ్బేరు సంత ప్రదేశంలో టవల్‌తో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. కాగా మృతుడికి ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఉండటం వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓడీ రమేష్ తెలిపారు.


చెట్టుకు ఉరి వేసుకున్న బాలస్వామి

వివాహిత ఆత్మహత్య

రాజోలి: జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం మాన్‌దొడ్డి గ్రామంలో పరిమళ (27)అనే మహిళ శుక్రవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆమె భర్త వెంకట్రాముడు, అతని బంధువుల వేధింపులు తట్టుకోలేక ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి దర్యాప్తులో తేలింది. తన భర్తతో పాటు మరో ఆరుగురు బంధువులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈమెకు ఒక బిడ్డ, ఒక కొడుకు ఉన్నారు.


ఆత్మహత్యకు పాల్పడిన పరిమళ

పాము కాటుతో మహిళ మృతి

దామరగిద్ద: పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఉడ్మల్‌గిద్దకు చెందిన రాములు భార్య సరిత(22) అనే మహిళ రోజులాగే శుక్రవారం ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారు జామున పాము కాటు వేసింది. చికిత్స నిమిత్తం పేట ఏరియా ఆసుపత్రికి కుటుంబీకులు తరలించగా పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ సరిత మృతి చెందింది. కోయిల్‌కొండ మండలం కొండాపూర్‌కు చెందిన సరితతో ఉడ్మల్ గిద్దకు చెందిన రాములుకు రెండేళ్ల క్రితం వివాహమైంది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

'సీఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నారు'

పెంట్లవెల్లి: ముఖ్య మంత్రి కేసీఆర్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి కురమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు. హామీలను అమలు చేయాలని పోరాడుతుంటే కమ్యూనిస్టులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాయకులు బాలస్వామి, నాగరాజు, కురుమయ్య పాల్గొన్నారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

అందని పశువైద్యం

- రోగాలతో మూగజీవాలు విలవిల
- నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్న రైతులు

కోడేరు: మండలంలో పశువైద్యం అందని ద్రాక్షగా మారింది. మండలంలో 90 శాతం ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు ఆవులు, గేదెలు, గొర్రెలను పెంచుతూ పాడి పరిశ్రమతో లబ్ధి పొందుతున్నారు. మూగ జీవాలు వ్యాధుల బారిన పడితే పశు వైద్య కేంద్రాల్లో మూగజీవాలకు సరైన వైద్యం అందకమృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో మూగ జీవాలకు చిన్న వ్యాధి సోకినా నాటు వైద్యుని ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో ఉన్న పశు వైద్య కేంద్రాల్లో సరైన సిబ్బంది లేరు. ఆసుపత్రి భవనాలు శిథిలావ్యవస్థకు చేరాయి. కొన్ని కేంద్రాల్లో చిన్న పాటి వర్షం కురిస్తే ఆసుపత్రిలో ఉన్న మందులు తడసి ఉపయోగం లేకుండా పోతున్నాయి. మండల కేంద్రమైన కోడేరులో సోంత పశు వైద్య కేంద్రం లేకపోవడంతో పాత గ్రామ పంచాయతీ భవనంలో పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని నార్సయిపల్లి, రాజాపూర్ తదితర గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి.


కోడేరు గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహిస్తున్న పశువైద్య కేంద్రం

సిబ్బందిని నియమించాలి



పశు వైద్య కేంద్రాల్లో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నాం. పశువులకు వ్యాధి వస్తే వైద్య కేంద్రానికి తెస్తే వైద్యుల్లేరని చెప్పుతున్నారు. వెంటనే నియమించాలి.

- లింగయ్య

ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో మూగ జీవులకు జబ్బు చేస్తే ప్రైవేట్ పశు వైద్య శాలలకు వెళ్తున్నాం.

- వెంకటయ్య, కోడేరు

మృతువాత పడుతున్నాయి



రాజపూర్‌లో రెగ్యులర్ పశువైద్యాధికారి లేకపోవడంతో పశువులు, గొర్రెలు జబ్బుబారినపడి మృత్యువాత పడుతున్నాయి. అధికారులు డాక్టర్‌ను నియమించాలి.

- లక్ష్మయ్య, రాజపూర్

కొనసాగుతున్న ఎస్‌పీఎం కార్మికుల సమ్మె

కొల్లాపూర్ రూరల్: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎస్‌పీఎం కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్‌పీఎం నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్‌పీఎం కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలన్నారు. 20 ఏండ్లకు పైబడి రెగ్యులర్ అవుతామనే అశతో పనిచేస్తున్నామనిపేర్కొన్నారు. ప్రభుత్వం తమపై కనికరం చూపి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సరైన హామీ వచ్చే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బాలరాజు, శివకుమార్, కురుమయ్య, వజీద్, అఖిల్, మహేష్, పాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని చేపట్టాలి

పెంట్లవెల్లి: మండల పరిధిలోని సింగవరం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. మొక్కలతోనే మంచి వాతావరణం ఏర్పడుందన్నారు. కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి పూజ

కోడేరు: మండల కేంద్రమైన కోడేరుతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, కొండ్రావుపల్లి, ఎత్తం తదితర గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ఆయా ఆలయాల్లో వరలక్ష్మి వ్రతం చేశారు. అధికసంఖ్యలో ఆలయాల్లో పూజలు చేయడంతో కిట కిటలాడాయి. మహిళలు పూజలు నిర్వహించడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని శివాలయం అర్చకుడు శివయ్య తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

కోడేరు: వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ కోడేరు బస్టాండ్‌లో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మిద్దె కృష్ణయ్య, అధికార ప్రతినిధి కురుమయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణను అమలు చేసేవిధంగా చూడాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, చాన్న బాలస్వామి, రాజు, రామకృష్ణ, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండలాధ్యక్షుడిగా వెంకటస్వామి


వెంకటస్వామి గౌడ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కొల్లాపూర్ రూరల్: మండల గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కొల్లాపూర్ పట్టణానికి చెందిన వెంకటస్వామిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని అర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ముఖ్య అతిథిగా కొల్లాపూర్ గౌడ కులస్తుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గౌడ కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం ఈతచెట్లను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం గౌడ కులస్తులకు ఫెడరేషన్ ద్వారా లోన్ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి నెలకు మూడు వేల పించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు పెద్దకొత్తపల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో వెంకటస్వామిగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. గోవింద్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, సోమన్ గౌడ్, పుల్లయ్య గౌడ్, శ్రీరాం గౌడ్ పాల్గొన్నారు.

డీలర్ బందని రాజయ్య మృతి


రాజయ్య (ఫైల్)

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని కుడికిళ్ల గ్రామం లో రేషన్ డీలర్ రాజయ్య శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. రాజయ్య గత కొంత కాలంగా తీవ్ర అనార్యోగంతో బాధ పడేవాడు. శుక్రవారం పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు రాజయ్య కుమారుడు మురళి తెలిపారు. రాజయ్య మృతి పట్ల కొల్లాపూర్ మండల డీలర్లు, అధికారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నాణ్యమైన విద్యనందించాలి

- కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచన

పెద్దకొత్తపల్లి: కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను ఆయన పరిశీలన చేశారు. అనంతరం మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు వేణుగోపాల్, తహసీల్దార్ బి.అశోక్ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం

కొల్లాపూర్ రూరల్: అమ్మవారి కరుణ కోసం మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కొల్లాపూర్ మాధవ స్వామి ఆలయంలో మహిళలు సామూహిక వ్రతం నిర్వహించారు. అమ్మవారి ప్రతిమను అలకంరించి పురోహితులు వరలక్ష్మి వత్ర జపం పాటించగా మహిళ భక్తులు పల్లెంలో పచ్చని కొబ్బరి కాయ పెట్టి పసుపు కుంకుమలతో పాటు పూలతో అలకంకారం చేశారు. అనంతరం కొబ్బరి కాయకు మంగళ సూత్రాలు పెట్టి వాటిపై పసుపు కుంకుమ, పూలు చల్లుతూ అమ్మవారి మంత్ర జపంను పాటించారు. వరలక్ష్మి వత్రం చేయడం మూలంగా మాంగళ్య బంధం గట్టి పడటమే కాక అమ్మ వారి చల్లని చూపు ఆ కుటుంబాలపై ఉంటుందని ఆలయ పూజారి వివరించారు.

చెట్లే జీవనాధారం

పెద్దకొత్తపల్లి: సామాజంలో మనవ మనుగడకు చెట్లే జీవనాధారం అని యంపిపి వెంకటేశ్వరావు, ఎస్ఐ వెంకటరమణ అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పెద్ద చేస్తే అవి మనను కాపాడుతాయన్నారు. చెట్లు వాతావరణ కాలుష్యంను నివారిస్తాయిన్నారు. చెట్లను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, పోలీసు సిబ్బంది చాంద్ బాష, ఉశన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బోషన్న, లక్ష్మన్ నాయక్, అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యాక్షులుగా వెంకటయ్య, సురేందర్, రాజు, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కార్యదర్శులుగా లక్ష్మయ్య, పెద్దపుల్లయ్య, సుదర్శన్ , సింగోటి, మహిళా కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా గువ్వల అంజలయ్యలతో పాటు 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చెరువు పూడికతో లాభాలు

పెంట్లవెల్లి: చెరువుల పూడికవల్ల అనేక ప్రయోజనాలున్నాయని ఎంపీపీ నిరంజన్ రావు, జడ్పీటీసీ హన్మంత్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఊర చెరువు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చెరువుల్లో పూడిక తీయడంతో ఏడాదికి రెండు పంటలను పండించుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.ఎక్బాల్, మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి రామరావు, సింగిల్ విండో చైర్మన్ రఘుపతిరావు, సర్పంచ్ కోట్ల సురేంద ర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, వైస్ ఎంపీపీ బత్తిని రాధ, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, రామపూరం సర్పంచ్ బాలరాజు, బత్తిని రాజు, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటం

కొల్లాపూర్: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంత్రి కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతూరి ధర్మతేజ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయనే ఆశలతో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకుంటే మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగ అవకాశాలు లభించక నిరుద్యోగులు మనోవేదనకు గురివుతున్నారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి సతీష్‌కుమార్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, మహేష్, శేఖర్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

సద్దుమనిగిన చేపల చెరువు వివాదం


ఇరు గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్ఐ

పెంట్లవెల్లి: చేపల చెరువు స్వాధీనంపై ఇరు గ్రామాల మధ్య చెలరేగిన ఘర్షణ అధికారుల చొరవతో సద్దు మనిగింది. మండల పరిధిలోని సింగవరం వీపన గండ్ల మండలం సంపత్రావు పల్లి గ్రామాల మధ్య ఉన్న చేపల చెరువు స్వాధినం పై శుక్రవారం గామస్తులు గోడవ పడుతుంటే సమాచారం తెలుసుకున్న ఇరు మండలాల అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని ఇరు గ్రామస్థులతో చర్చించారు. ఇరు గ్రామాల వారు చెరువులో పట్టుకోవాలని సూచించారు. పెంట్లవెల్లి తహసీల్దార్ వెంకటరమణ త్వరలోనే సర్వే చేయించి హద్దు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు శాంతించడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

9న జిల్లాస్థాయి తైక్వాండో, ఆర్చరీ పోటీల ఎంపికలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న జిల్లాకేంద్రంలోని స్టేడియంలో జిల్లాస్థాయి తైక్వాండో,ఆర్చరీ అండర్ -14, 17 బాలబాలికలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్‌జిల్లా కార్యదర్శి హన్మంతుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు బోనోఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరుకావాలన్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	నక్షత్రం
మహేశ్వరి	బుడ్డారెడిపల్లి బ్రేకింగ్ న్యూస్
శ్రీకృష్ణ	ముబారక్

ఓవైపు ఆక్రమణలు,
మరోవైపు సదుపాయాల లేమి..!

- సీసీరోడ్డునూ వదలని కబ్జాదారులు
- నాణ్యతలేని డ్రైనేజీ నిర్మాణాలు
- వీధిలైట్ల ఏర్పాటులో పట్టింపులేనితనం
- ఇదీ శివశక్తి నగర్‌లోని దుస్థితి

శివశక్తినగర్ (క్లాక్‌టవర్): పట్టణంలోని 16వవార్డులో ఉన్న శివశక్తినగర్ ఓ వైపు ఆక్రమణలకు.. మరోవైపు సదుపాయాల లేమితో కొట్టుమిట్టులాడుతోంది. కాలనీలో భూముల ధరలు చుక్కలనంటుతుండడంతో ఖాళీగా ఉన్న స్థలాలే కాకుండా ఏకంగా రోడ్లకు కేటాయించిన స్థలాలను కూడా కబ్జాదారులు కమ్మేశారు. రోడ్ల మధ్యలోనే నిర్మాణాలు చేయడం ఇక్కడి కబ్జాదారుల దర్జాతనానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఒక వైపు రోడ్లస్థలాలు కబ్జాలకు లోనై రోడ్లు కుచించుకుపోతుంటే, ఇంకోవైపు కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లు కూడా నాణ్యతగా లేకుండా పోయాయి. కాలనీ ఏర్పాటయిన సమయంలో 24 ఫీట్లు వదిలిన రోడ్లు ఇప్పుడు 12నుంచి 14 ఫీట్లకు కుచించుకుపోయాయి. కాలనీలో రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే మురికికాల్వల నిర్మాణమూ దారితప్పింది. కొత్తగా నిర్మించిన డ్రైనేజీలకు ప్లాస్టరింగ్ చేయకుండా వదిలేశారని, దీంతోవీటి నాణ్యత ప్రశ్నార్థకంగా మారిందని కాలనీ వాసులు వాపోతున్నారు. సీసీరోడ్ల నిర్మాణానికి మొరం మట్టితో ముందస్తుగా గట్టిపరచి దానిపై సీసీరోడ్డు వేయాల్సి ఉండగా, ఇళ్లను కూల్చిన ఇటుకల మట్టినే వాడారని స్థానికులు చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలకు తోడు కాలనీలో విద్యుత్ సరఫరా కూడా మెరుగ్గాలేదని చెబుతున్న స్థానికులు చాలా దూరం నుంచి వైర్లతోనే కనెక్షన్ తీసుకోవాల్సి వస్తోందని, కాలనీలో అందుబాటులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీలో పారిశుధ్యనిర్వహణ కూడా సక్రమంగా ఉండడం లేదని, ఏరోజు చెత్తను అదే రోజు తీయడం లేదని, దీంతో దోమలు ప్రబలి డెంగ్యూ వచ్చే పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు.



ఆక్రమణకు గురైన రోడ్డు

డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత లేదు



మావీధిలో ఇటీవల నిర్మించిన డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత పాటించలేదు. కాల్వను నిర్మించాక ప్లాస్టరింగ్ చేస్తే నాలుగు కాలాలు ఉంటుంది. అయితే ఇక్కడ పైపైన చేసి వెళ్లిపోయారు. వర్షాకాలంలో వరదలొస్తే ఈ కాల్వ తెగిపోతుంది. సీసీరోడ్ల నిర్మాణంలోనూ మొరం కాకుండా ఇళ్లు కూల్చిన మట్టిని తెచ్చిపోశారు.

- ఉమామహేశ్వరి, కాలనీ వాసి

రోడ్లు ఆక్రమించుకున్నా.. పట్టించుకోవడం లేదు



శివశక్తినగర్‌లోని మాకాలనీలో రోడ్డు ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్నారు. ఈవిషయమై మేం ప్రజావాణితోపాటు, మున్సిపల్ కార్యాలయంలోనూ ఫిర్యాదు చేశాం. అయినా ఎవరూ పట్టించుకోకపోవడం దారుణం. ఇప్పటికైనా స్పందించి ఈ అక్రమకట్టడాలను తొలగించాలి. అంతేకాకుండా కాలనీలో కనీస వసతులు కల్పించకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది.

- నరేందర్‌రాజు, కాలనీవాసి

కనీస వసతులు లేవు

వేలాది రూపాయల పన్నులు మున్సిపాల్టీకి చెల్లిస్తున్నాం. అయినా కాలనీలో కనీస వసతులు కల్పించకపోవడం దారుణం. రోడ్లు, మురికికాల్వలు, వీధిలైట్లు కూడా వేయించకపోతే ఎవరికి చెప్పుకోవాలి. ఏకంగా రోడ్లనే ఆక్రమిస్తున్నా పట్టించుకోకపోవడానికి కారణమేంటో అధికారులే చెప్పాలి.

-షోయబ్, కాలనీ వాసి


మురుగుతో నిండిన కాల్వలు


రోడ్డును ఆక్రమించి జరిపిన నిర్మాణం



కూరగాయల ధరలు

టమాట	40	క్యాప్సికమ్	44
వంకాయ	34	దొండకాయ	30
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	48	బిర్నీస్	44
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	34	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	16

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ	
మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

గతుకులకు..అతుకులు

- దెబ్బతిన్న రోడ్డుపై ప్యాచ్ వర్క్
- వాహనదారులకు తాత్కాలిక ఉపశమనం

రాజేంద్రనగర్: గతుకులకు అతుకులు వేస్తున్నారు.. చాలారోజులుగా దెబ్బతిన్న పాలమూరు రహదారులకు ఎట్టకేలకు కాయకల్ప చికిత్స చేపడుతున్నారు..జిల్లాకేంద్రంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు..ఇదే విషయమై నాలుగురోజుల క్రితం 'ఆంధ్రజ్యోతి'లో అడుగుకో గుంత పేరిట కథనం ప్రచురితమైంది. స్పందించిన జాతీయరహదారి అధికారులు శుక్రవారం గుంతలపై బీటీ వేశారు..గుంతలు, ప్యాచ్ లున్న చోట బీటీ వేయడం వల్ల వాహనదారులకు కొంత ఉపశమనం కలిగింది.. శ్రీనివాసకాలనీనుంచి బండమీదిపల్లి వరకు రెండు వైపుల రహదారి పూర్తిగా దెబ్బతింది.. ఈ దారిగుండా ప్రయాణం చేసే వాహనదారులు ముఖ్యమంగా ద్విచక్రవాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. ప్రధాన రహదారి విసర్తరణ పనులు ఆలస్యం కావడం వల్ల ముందుగా తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు..అయితే గతుకులపై వేస్తున్న బీటీని చదును చేయకుండా వదిలేయడం వల్ల ప్యాచ్ లు ఎగుడుదిగుడుగా పడుతున్నాయి.. ఇన్నాళ్లు ఎండలున్నపుడు కాకుండా శుక్రవారం వాతావరణం చల్లబడటం, చిరుజల్లులు కురుస్తున్న సమయంలో బీటీ పనులు చేయడం వల్ల కొంత ఇబ్బందికరమేనన్న విషయం స్పష్టమవుతోంది.



జడ్పీ ముందు ప్యాచ్ వర్క్ చేస్తున్న సిబ్బంది

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- స్టార్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ఆస్పత్రికి వచ్చే నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన భగీరథ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రైవేటు న్యూ స్టార్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో చాలామంది నిరుపేదలు ఉన్నారని, అలాంటి వారు ఆస్పత్రికి వస్తే అధిక ఫీజులు వసూలు చేయకుండా నామినల్ ఫీజులు తీసుకొని వైద్యం చేయాలన్నారు. అనవసరపు ఆపరేషన్లు చేయకుండా నిబంధనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి యాజమాన్యం డా. సురేష్, ఆస్పత్రి కన్ సల్ టెంట్ డాక్టర్లు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.


ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

పనులను వేగంగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- ఆధునిక రైతుబజార్ పనుల పరిశీలన

పాలమూరు: పట్టణంలోని తూర్పు కమాన్ దగ్గర రూ.5.50కోట్లతో నిర్మిస్తున్న రైతుబజార్ నిర్మాణ పనులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక రైతుబజార్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయించాలని సూచించారు. నిర్మాణంలో ఏమైన అనుమానాలు ఉంటే మార్కెటింగ్ అధికారులను సంప్రదించాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఇక్కడ రైతుబజార్ పూర్తి అయితే సగం పట్టణానికి సౌకర్యంగా ఉంటుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, తదితరులు ఉన్నారు.

హాలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

రేపు సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో వైద్యశిబిరం

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణ సీనియర్ సిటిజన్ ఫోరం, తెలంగాణ నాన్ గజిటేడ్ అధికారుల సంఘం, తెలంగాణ పెన్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు టీఎన్ జీఓ భవన్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు టీఎన్ జీఓ జిల్లాఅధ్యక్షుడు రామకృష్టారావు, పట్టణ సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి వస్కంటి నాగభూషణం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరానికి కంటి, గుండె, నరాల నిపుణులు పాల్గొంటారని పేర్కొన్నారు. శిబిన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

మూడ్రోజుల్లో వందశాతం ఓడీఎఫ్

- 8236 మరుగుదొడ్లకు 8158 పూర్తి
- సీడీఎంఏ సమీక్ష


సీడీఎంఏ సమీక్షలో పాల్గొన్న అధికారులు

రాజేంద్రనగర్: పాలమూరు మున్సిపాలిటీ వందశాతం ఓడీఎఫ్ దిశగా అడుగులు వేస్తోంది.. మరో రెండు, మూడ్రోజుల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి ఓడీఎఫ్ మున్సిపాలిటీగా డిక్లేర్ చేయనున్నారు. శుక్రవారం అన్ని మున్సిపల్ కమిషనర్లతో సీడీఎంఏ టికె శ్రీదేవి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఆగష్టు 10లోగా అన్ని మున్సిపాలిటీలలో వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ దేవ్ సింగ్ మాట్లాడుతూ పాలమూరు మున్సిపాలిటీలో 8236 మరుగుదొడ్లకు గాను ఇప్పటివరకు 8158 నిర్మాణాలు పూర్తి చేశామని, మిగతా 78 నిర్మాణాలను ఒకట్రెండురోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలోని కొత్తగంజ్ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పవిత్రాల ప్రధానోత్సవం ఆచార్యులను సన్మానించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కొత్త చంద్రశేఖర్ గుప్త, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కౌకుంట్ల చంద్రమౌళిగుప్త తదితరులు పాల్గొన్నారు.

నేడు మోదీ, కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: జిల్లా ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రధాని నరేంద్రమోదీ, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు తెలంగాణ చౌరస్తాలో క్షీరాభిషేకం చేస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

రాఖీ పండుగ.. వ్యాపారాలు నిండుగా..

- వివిధ రకాల డిజైన్ లో వచ్చిన రాఖీలు
- వాడవాడలా వెలిసిన దుకాణాలు
- కళకళలాడుతున్న షాపులు

మెట్టుగడ్డ: అన్నా... చెల్లెలు.. అక్క... తమ్ముళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకునేందుకు ఏడాదికి ఒక రోజు వస్తుంది. ఆ రోజు తమ ప్రేమకు ప్రతీకగా అన్న, తమ్ముడికి రాఖీ కడతారు. ఆ రోజు రానే వచ్చింది. ఈనెల 7న రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకునేందుకు అందరూ సిద్ధమయ్యారు. ఇందుకోసం పట్టణంలోని బజార్లన్నీ రాఖీ దుకాణాలతో నిండిపోయాయి. ఏ వీధిలో చూసినా, ఏ బజార్లో చూసినా రాఖీ దుకాణాలే వెలిశాయి. పట్టణమంతా మూడు రోజుల ముందే కళకళలాడుతుంది. కొందరు హోల్‌సేల్‌గా రాఖీలను కొనుక్కొచ్చి చిన్న చిన్న షెడ్డులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన ప్రాంతాలైన గడియారం చౌరస్తా, పాన్ చౌరస్తా, పుట్నాలబట్టి, రాంమందిర్ చౌరస్తా, న్యూటౌన్ లలో ఈ దుకాణాలు అధికంగా ఉన్నాయి. కొందరు చిన్న చిన్న వ్యాపారస్తులు ఈ ప్రాంతాల్లో హోల్‌సేల్‌గా కొని రిటేల్ ధరలకు అమ్ముకుంటున్నారు. వీటితో పాటు కిరాణం దుకాణాలలో కూడా రాఖీలను విక్రయిస్తున్నారు. అయితే గత ఏడాదితో పోలిస్తే దుకాణాలు విపరీతంగా పెరిగాయి. అనేక మాడళ్లు వచ్చాయి. రంగురంగులు, ముత్యాలు, పగడాలు, వివిధ రూపాలు, ఆకారాలు, నమూనాలతో వందల రకాల మాడళ్లు అందుబాటులో ఉన్నాయి. ట్రెండ్‌కు అనుగుణంగా చిన్నవిగా ఉండే రాఖీలనే ఇష్టపడుతున్నారు. కొన్ని ప్రధాన చౌరస్తాలలో వెండి రాఖీలు కూడా లభ్యమవుతున్నాయి. రూ. 1 నుంచి రూ. 2వేల వరకు కూడా రాఖీల ధరలు ఉన్నాయి.



పట్టణంలో వెలిసిన రాఖీ దుకాణం







వివిధ రకాల డిజైన్ల రాఖీలు

భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

- వివిధ ఆలయాలలో వ్రతాలలో పాల్గొన్న మహిళలు


వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

మహబూబ్‌నగర్‌టౌన్: శ్రావణశుక్రవారం రెండోవారం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోనిపలుఆలయాల్లో, స్వగృహాల్లో మహిళా భక్తులు కలశపూజల్లో అధికసంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు కంకణదారణతో లక్ష్మి అమ్మవారిని అవాహనం చేసుకొనితాము సుమంగళిగా ఉండాలని,తమ కుటుంబాలు సిరిసంపదలతో తులతూగాలని కోరుకుంటారు.లక్ష్మీదేవత కటాక్షంతో తమ కోర్కెలు తీరుతాయని భక్తులు వ్రతాలు చేపట్టారు.

- అనంతలక్ష్మిగార్డెన్ లో శుక్రవారం చతుర్మాస దీక్షల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.ఉత్తరమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థపాదులస్వామి ఆశీర్వదించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
- హన్మన్ పురలోని ఆంజనేయస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరిగాయి. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పాలమూరు యూనివర్సిటీలోని అమ్మవారి దేవాలయాలలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- జడ్పీ కార్యాలయంలో సమీపంలోని సాయిబాబా దేవాలయంలో సామూహిక వరలక్ష్మివ్రతాలు జరిగాయి.టీచర్స్ కాలనీ లోని రామాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.
- బండమీదిపల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మివ్రతాలు జరిగాయి.

అంధుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని అంధుల ఆశ్రమ పాఠశాలను డీఈఓ సోమిరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. పాఠశాలలో బోధన ఎలా సాగుతుంది... వసతులు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నందున సకలాంగులతో పోటీపడి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఆయన ఆదేశించారు.

'వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి'

పాలమూరు: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని - వర్గీకరణ అంశంపై నోట్‌ఫైల్ పెట్టాలని టీఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంప్ కార్యాలయానికి మెయిల్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సింగిరెడ్డి పరమేశ్వర్, వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డ యాదయ్య, రాయికంటి రాందాసు, ఆర్.లాజర్, మీసాల రాము, సి.బాలరాజు, పాతూరు రమేశ్ , మెట్టు అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

టెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష)ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని సత్యం కోచింగ్‌సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శుక్రవారం ప్రకటించిన టెట్ ఫలితాల్లో పేపర్-1లో బల్లె సుమన 136 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సా ధించగా, బి.రాజేశ్వర్ (129), నిర్మల (127), ఆదిత్య చౌదరి (115), తబుస్సుమ్ (115), భాగ్యశ్రీ (115), యాస్మిన్ (115), పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వీరిని సత్యం కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె.రాధాసత్యం అభినందించారు. అధ్యాపకులు లక్ష్మయ్య, శివకుమార్,రాము,యాదగిరి,వేణు పాల్గొన్నారు.

- జిల్లా కేంద్రంలోని విజేత కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థిని ప్రీతిఅనురాగ్ పేపర్ 1లో 150మార్కులకు గాను 136 సాధించి ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని విజేత కోచింగ్‌సెంటర్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అభినందించారు.
- టెట్ ఫలితాల్లో శ్రీ పాలమూరు కోచింగ్‌సెంటర్‌కు చెందిన విద్యార్థి శ్రీకాంత్ పేపర్ -1లో 135 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. విద్యార్థిని కోచింగ్‌సెంటర్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్‌గౌడ్ అభినందించారు.
- టెట్ ఫలితాల్లో ప్రగతి కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పేపర్-1లో వీరేశ్వరి (129), గాయత్రి (123) ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అకాడమి డైరెక్టర్ మోహన్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు జనరల్ ఆస్పత్రి, డీఎంహెచ్ఓ కార్యాలయంలో హరితహారం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, జనరల్ ఆసత్రి ఆవరణలో శనివారం ఉదయం 7:30 గంటలకు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ రొనాల్డ్ రోస్, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

పెండిగ్ వేతనాల కోసం డీఈని కలిసిన విద్యుత్ కార్మికులు

పాలమూరు: 2016లో పెయిడ్ హాలిడేస్ బిల్లుతో పాటు 2017 జూన్ , జూలై నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని విద్యుత్ కార్మికులు కోరారు. శుక్రవారం విద్యుత్ శాఖ డీఈఈ బి.నవీన్ కు మార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈపీఎఫ్ ఏరియర్స్ తదితర సమస్యలను డీఈఈకి వివరించారు. డీఈని కలిసిన వారిలో విద్యుత్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అంబదాసు, సిరాజ్‌అల్లి, రాములు, పి.కేశవులు, జాకీ, సురేందర్, శివకుమార్, నరేందర్, అశోక్, శేఖర్, యం.డి మోయిజ్, రాఘశేందర్, అశోక్, రాజు, వినోద్‌కుమార్, సురేష్ తదితరులున్నారు.


బుట్టలలో ఏపుగా పెరిగిన గోధుమ మొలకలు (ఫైల్)

గిరిజనం పండుగ ఇది.. తొమ్మిది రోజుల పర్వదినం ఇది.. డప్పుల మోతలు, పాటలు, నృత్యాలతో తండాలు మారుమోగే సందర్భమిది... కన్నె పిల్లల పండుగ ఇది.. పంటలను కాపాడే దేవతకు ప్రత్యేక అర్చన ఇది.. ఇదే గిరిజనులు ఉత్సాహంగా జరుపుకొనే తీజ్ పర్వదినం. ఏటా శ్రావణమాసంలో నిర్వహించుకొనే ఈ వేడుకలకు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ గుర్తింపు దక్కింది. యువతులతో పాటు తండాలోని వారందరూ ఉమ్మడిగా చేసుకొనే ఈ పండుగపై ప్రత్యేక కథనం...

తండాల్లో.. గిరిజనోత్సవం

- కన్నెపిల్లల కలల పండుగ తీజ్
- బంజారాల సంప్రదాయ వేడుక
- శ్రావణంలో ధూంధాంగా తొమ్మిది రోజులు
- తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ గుర్తింపు

అచ్చంపేట : గిరిజనులు అత్యంత వైభవంగా జరుపుకొనే పండుగల్లో తీజ్ (మొలకల పండుగ) ప్రధానమైనది. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, మారెమ్మ దేవతలకు శ్రావణమాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాల మాదరిగానే, గిరిజనులు తీజ్ పండగను ఉత్సాహంగా జరుపుకుంటారు. మెరామ్మ, తీజ్, మత్రాల్, సీత్ల తదితర దేవాతలను పూజిస్తూ పండుగలు జరుపుకుంటారు. మెరామ్మ తండాలను రక్షిస్తే, తీజ్ దేవత పంటలను కాపాడుతుందని గిరిజనుల విశ్వాసం. సీత్ల పశు సంపదను వృద్ధి చేస్తుందని, మత్రాల్ పిల్లలకు రోగాలు రాకుండా కాపాడుతుందని వారి నమ్మకం.

తీజ్ వేడుకల్లో తొలి అంకం

ఈ వేడుకల నిర్వహణకు ముందు గిరిజనులందరూ సమావేశమవుతారు. వేడుకలకు నాయకుడిగా తండాలోని ఓ పెద్ద మనిషిని ఎన్నుకుంటారు. ఆయనతో పాటు కారోబార్, దావులను నియమించుకుంటారు. పండగ ముగిసే వరకు ఆ ముగ్గురి ఆదేశానుసారం తండా వాసులంతా నడుచుకుంటారు. ఆ తర్వాత యువతులు ప్రతి ఇంటి నుంచి బియ్యాన్ని సేకరించి తాము ఎన్నుకున్న నాయకుడికి అప్పగిస్తారు. ఆయన ఆ బియ్యాన్ని విక్రయించి వచ్చిన డబ్బుతో గోధుమలు, శనగలు కొనుగోలు చేసి తీసుకువస్తాడు.

తండాను కాపాడే దండి మేరమ్మ

దండి మేరమ్మ తండాను రక్షిస్తుందని గిరిజనుల విశ్వాసం. పందిరి వద్ద పేడతో అలికి ముగ్గు వేస్తారు. ఒక ఇత్తడి చెంబును పసుపుతో అలంకరించి, అందులో నీళ్ల పోసి ముగ్గుపై ఉంచుతారు. అందులో వేపకొమ్మలను పెడతారు. దాని ముందు వెండి కడియాలు, దండెలు వంటి ఆభరణాలను పెట్టి మేరమ్మను ప్రతిష్ఠిస్తారు. ఆమెకు నైవేద్యంగా మేకపోతును బలి ఇస్తారు. మేక శరీరంలో నుంచి ఒక ఎముక, కాలేయంను అమ్మవారికి ప్రసాదంగా సమర్పిస్తారు. తర్వాత ఆ మాంసాన్ని తండాలోని అన్ని కుటుంబాలకు పంపిణీ చేస్తారు.

పెళ్లికాని యువతులే పూజారులు

ఈ పండుగకు పెళ్లి కాని యువతులే పూజారులుగా వ్యవహరిస్తారు. బుట్టలలో పోసిన గోధుమ గింజలు మొలకెత్తి నారుగా మారే వరకు వారే పూజలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు వారు అక్కడే ఉండి ఉపవాస దీక్ష చేస్తారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో తండాకు సమీపంలోని బావి నుంచి నీటిని తీసుకువచ్చి మొలకల బుట్టలకు పోస్తారు. ఆ తర్వాత పచ్చకూర, రొట్టెలు మాత్రమే తిని అక్కడే నిద్రపోతారు. పెళ్లి కాని గిరిజన యువకుడిని వారికి సహాయకుడిగా ఉంచుతారు.

8వ రోజు గన గోర్‌లకు ప్రత్యేక పూజలు

పందిరిని ఏర్పాటు చేసిన ఎనిమిదవ రోజు నాయకుడి అనుమతితో గిరిజన యువతులంతా కలిసి సమీపంలోని చెరువు వద్దకు వెళ్తారు. నల్లరేగడి మట్టిని తీసుకొని తండాలోని అనుభవజ్ఞుడి సమక్షంలో ఒక ఆడ, మగ బొమ్మలను తయారు చేయిస్తారు. ఆడ బొమ్మను గిరిజన సంప్రదాయ వస్త్రాలతో అలంకరిస్తారు. మగ బొమ్మకు మగవారి దుస్తులను వేస్తారు. ఈ బొమ్మలను గన్, గోర్ అని పిలుస్తారు. గన్ అంటే మేరామ, గోర్ అంటే సేవాభాయి అని భావన.


గ్రామపెద్దలకు తీజ్ మొలకల రుమాలులో పెడుతున్న గిరిజన యువతులు

తొమ్మిదో రోజు చివరి ఘట్టం

తొమ్మిదో రోజు సాయంత్రం తీజ్ బుట్టలకు పూజలు చేస్తారు. యువతులు, మహిళలు బుట్టలను తలపై పెట్టుకొని తండా సమీపంలోని నీటి ప్రవాహం వద్దకు వెళతారు. అక్కడ తుది పూజలు నిర్వహించి ఆ బుట్టలను నీటిలో వదిలిపెడతారు. ఇంటి నుంచి తీసుకెళ్లిన పచ్చకూర, రొట్టెలను అక్కడే భుజిస్తారు. పూజారులుగా వ్యవహరించిన యువతులు ఇంటికొచ్చాక సోదరులు వారిని పీటలపై కూర్చోబెట్టి కాళ్లకు నమస్కరిస్తారు. తర్వాత తీజ్ పందిరి ఎదురుగా ఏర్పాటు చేసిన ఊయలను అందరూ కలిసి తొలగిస్తారు. దీంతో తీజ్ పండగ ముగుస్తుంది.

దుస్సరి తీగలతో బుట్టల తయారీ

నాయకుడు తెచ్చిన గోధుమలను యువతులు, మహిళలు పెద్దల సమక్షంలో పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఒక ఇత్తడి బిందెలో పోసి నాన బెడతారు. అనంతరం పొలాల్లో దొరికే దుస్సెరి తీగలను తీసుకొచ్చి చిన్న చిన్న బుట్టలను అల్లుతారు. మరుసటి రోజు సాయంత్రం తాము తయారు చేసిన బుట్టలను తీసుకొని డప్పుల మోతల నడుమ నృత్యం చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి పుట్టమట్టి తీసుకొస్తారు. వెళ్లే దారిలో నానబెట్టిన శనగలను యువతులు రేగు ముళ్లకు కుచ్చేందుకు యత్నిస్తారు. యువకులు వారిని అడ్డుకుంటూ ఉంటారు. ఇలా ఆట పాటల నడుమ ఊరేగింపు కొనసాగుతుంది. చివరగా పుట్టమట్టిని తెచ్చి బుట్టల్లో నింపు నానబెట్టిన గోధుమలను నాటుతారు. తండా మధ్యన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిపై బుట్టలను ఉంచుతారు. దాని ఎదురుగా ఊయలలను ఏర్పాటు చేస్తారు.

దేవత బుట్టను దాచి పెడతారు

తీజ్ పందిరిపై ఒక ప్రత్యేకమైన చిన్న బుట్ట ఉంటుంది. దానిని 'చెడ్‌పల్లికుళ్ళిని' అని పిలుస్తారు. యువతులకు సహాయంగా ఉన్న యువకుడు ఎనిమిదవ రోజు ఆ దేవత బుట్టని ఎవరికీ తెలియకుండా తీసుకెళ్లి దాచి పెడతారు. ప్రతి రోజూ బుట్టలకు పూజలు చేస్తున్న యువతులు ఆ బుట్టను తిరిగివ్వాలని అతడిని బతిమిలాడతారు. అప్పుడతను తీజ్ తల్లిదండ్రుల పేర్లు చెప్పాలని, అప్పుడే తానా బుట్టను ఇస్తానని చెప్తాడు. తీజ్ దేవత తల్లి మహాలక్ష్మమ్మ, తండ్రి సేవాలాల్ మహరాజ్ అని యువతులు సమాధానం ఇస్తారు. దీంతో అతడి తాను దాచిపెట్టిన బుట్టను ఇచ్చేస్తాడు. వారా బుట్టను తిరిగి పందిరిపై ఉంచుతారు. అనంతరం పందిరిపై నుంచి బుట్టలను దించుతారు. ఆ రోజంతా ఊయల ఊగుతూ మహిళలు, యువతులు సరదాగా గడుపుతారు. డప్పుల మోతలు, పాటలు, నృత్యాలతో తండాలు మారుమోగుతాయి. సాయంత్రం మొలకల నుంచి తీజ్‌ను తీసి నాయకుడి రుమాలులో పెడతారు. నాయకుడితో పాటూ తండాలోని వారందరినీ ఒక చోట కూర్చోబెట్టి తీజ్ బుట్టలకు పూజలు చేస్తారు. గిరిజన యువతులు మొలకలను తీసి వారి రుమాలులో, చెవుల మధ్యన ఉంచుతారు. తొమ్మిది రోజుల పాటు తమ పూజలందుకున్న తీజ్ తమను వదిలి పెట్టి వెళ్లిపోతుందంటూ బాధతో దుఃఖిస్తారు.


తీజ్ పందిరి వద్ద సంప్రదాయ నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు (ఫైల్)

సౌదీ నుంచి 23 రోజులకే

పల్లెగడ్డకు శవం

- తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ విశేష కృషి

నారాయణపేట: సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించిన కోస్గిమండలం పోలేపల్లి పల్లెగడ్డ గ్రామానికి చెందిన తడకలి మల్లయ్య(40) మృతదేహం ఈనెల 3న స్వగ్రామానికి చేర్పించడంలో తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నందిదేవేందర్‌రెడ్డి విశేష కృషి చేశారని చెప్పవచ్చు. 2014లో సౌదీలోని దుమ్మామ్‌కు జీవనోపాదికి వెళ్ళిన మల్లయ్య సెలవుపై వచ్చి తిరిగి సౌదీకి వెళ్ళాడు. గతనెల జూలై 13న మల్లయ్య మృతిచెందినట్లు తోటి కూలీలు ఫోన్ ద్వారా భార్య శ్యామలమ్మకు సమాచారమిచ్చారు. 14న జిల్లాకలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు తన భర్త ఆచూకి తెలిపి తమ వద్దకు చేరేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించింది. ఆంధ్రజ్యోతిలో ప్రముఖంగా ప్రచురించిన కథనంతో తెలంగాణ గల్ఫ్ అసోషియేషన్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి గల్ఫ్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి శవాన్ని రప్పించేలా చర్యలు తీసుకున్నారు. మృతుడికి భార్యతో పాటు పదోతరగతి చదువుతున్న భ్రమరాంభిక, 8వ తరగతి చదువుతున్న మహేశ్వరి, మూడో తరగతి చదువుతున్న గణేష్‌లు సంతానం ఉన్నారు. మృత దేహాన్ని సౌదీనుంచి ఇండియాకు త్వరగా పంపాలని నంగి దేవేందర్‌రెడ్డి మధద్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇండియన్ ఎంబాసికి, భారత విదేశాంగ దృష్టికి తీసుకువెళ్ళారు. తెలంగాణ ఎన్ఆర్ఐ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఈమేయిల్ ద్వారా పంపించారు. ఎట్టకేలకు 23రోజుల తర్వాత శవం ఇండియాకు చేరింది. శవపేటిక రవాణాకు హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్‌నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలం పల్లెగడ్డ వరకు తెలంగాణ ఎన్ఆర్ఐ విభాగం వారు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు.


మల్లయ్య (ఫైల్)

రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈమూడేళ్లలో గల్ఫ్‌దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసీ కార్మికులు వివిద కారణాలతో 600ల మందికి పైగా చనిపోయారని శంషాబాద్, హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్‌లోని డెత్ రిజిస్టర్‌లో నమోదయియ్యాయని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, మృతధన సహాయం చెల్లించాలని 2008లో ఉద్యమనాయకుడిగా కేసీఆర్ అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. కానీ అధికారంలోని వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆమలు చేయడం లేదని విమర్శించారు. విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జిస్తూ దేశ ప్రగతికి పాటుపడుతున్న గల్ఫ్ కార్మికులు చనిపోయిన సందర్భాల్లో వారిని ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యతఅని దేవేందర్‌రెడ్డి అన్నారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందుల్లో ఉన్నవారు సలహాలు, సహాయం కోసం తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ హెల్ప్‌లైన్ నెంబర్ 814 358 8886కు సంప్రదించాలన్నారు. సౌదీనుంచి నెలల తరబడి శవాల తరలింపు సమయం పడుతున్న నేపథ్యంలో 23రోజులకే మల్లయ్య శవం పల్లెగడ్డకు తరలించడంలో దేవేందర్ రెడ్డి కృషి ఎంతో ఉంది.



ధన్వాడలో..



వనపర్తిలో..





గద్వాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

వరాలిచ్చే కల్పతరువు

మహాలక్ష్మి





కల్వకుర్తి : కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..



కొల్లాపూర్: మాధవ స్వామి ఆలయంలో ..



నాగర్‌కర్నూల్ అయ్యప్పస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



జడ్చర్లలోని శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో



అయిజలో..

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. భర్త, పిల్లాపాపల్ని చల్లగా చూడు తల్లీ అంటూ, సుఖ సంపదలు ఇవ్వుతల్లి అంటూ వేడుకున్నారు. ముత్తయిదువులందరూ కలిసి పూజ చేసి, వాళ్లనే వరలక్ష్మి అమ్మవారిగా భావిస్తూ వాయనం సమర్పించుకుని, దీవెనలందుకున్నారు. వాయనం ఇస్తున్నవారు 'ఇచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ ఉంటే, పుచ్చుకున్నవారు 'పుచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ దీవించారు. అనంతరం అమ్మవారికి ఇష్టమైన ప్రసాదాలు ధూప దీప నైవేద్యాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.



ఊట్కూర్ శిశు మందిర్‌లో ..



మహబూబ్‌నగర్‌లో సామూహిక వ్రతాలు




అచ్చంపేట: సరస్వతీ శిశు మందిర్‌లో సామూహిక వ్రతాలు



భూత్పూర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో..

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ఛిటీల్స్



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిన వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు

17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు

20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special


కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
